

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls



E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 149 | ది. 14-8-2025 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 149 | Date : 14-8-2025 | Thursday | Pages : 8 | Rs.1/- |


# సుప్రీంకోర్టు సంచలన తీర్పు...

- కోదండరామ్, ఆలీఖాన్ ఎమ్మెల్సీల నియామకాలపై సుప్రీంకోర్టు స్టే
- గవర్నర్ కోటా ఎమ్మెల్సీ సీట్లపై సుప్రీం కోర్టు తీర్పు
- ఎమ్మెల్సీలుగా కోదండరామ్, ఆలీఖాన్ ప్రమాణస్వీకారాన్ని తప్పుబట్టిన సుప్రీంకోర్టు





**న్యూఢిల్లీ, ఆగష్టు 13 (వార్తాప్రభ) :** కోదండరామ్, అమీర్? ఆలీఖాన్?లకు సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. వీరిద్దరి? ఎమ్మెల్సీల నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే ఇచ్చింది. నియామకాలను నిలిపివేస్తూ తీర్పు వెలువరించింది. ఎమ్మెల్సీలుగా వారి ప్రమాణస్వీకారాన్ని తప్పుబట్టింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణ స్వీకారం చేయడం తప్పని వెల్లడించింది. వీరి నియామకాలపై బీఆర్?ఎస్ నేతలు దాసోజ్? శ్రవణ్?, సత్యనారాయణ పిటిషన్ దాఖలు చేశారు. గత బీఆర్?ఎస్ ప్రభుత్వంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్?, సత్యనారాయణను ప్రతిపాదించగా అప్పటి గవర్నర్ తమిళసై తిరస్కరించారు. దీంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. కాగా 2024 జనవరి 13న కాంగ్రెస్? ప్రభుత్వం కోదండరామ్?, అమీర్? ఆలీఖాన్ పేర్లను ఎమ్మెల్సీల అభ్యర్థిత్వాలకు పంపగా గవర్నర్ వాటిని ఆమోదించారు. గవర్నర్? నిర్ణయంపై దాసోజ్? శ్రవణ్?, సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. కోదండరామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. మరోసారి కోదండరామ్, అలీఖాన్ పేర్లను గవర్నర్?కు పంపగా ఆమోదించడతో వారు ఎమ్మెల్సీలుగా నియమితులైయ్యారు. గవర్నర్ నిర్ణయంపై శ్రవణ్, సత్యనారాయణ ఆగస్టు 4న సుప్రీంకోర్టుకు వెళ్లారు. గవర్నర్? కార్యాలయం కూడా సుప్రీంకోర్టులో పిటిషన్? దాఖలు చేసింది. విచారణ జరిపిన సుప్రీంకోర్టు కోదండరామ్?, అమీర్ ఆలీఖాన్ ప్రమాణాస్వీకారాన్ని తప్పుబట్టింది.

**మధ్యంతర ఉత్తర్వులను సవరించిన సుప్రీంకోర్టు :** తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటు గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయడాన్ని తప్పుబట్టింది. దానికి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేస్తామని జస్టిస్? విక్రమ్?నాథ్?, జస్టిస్? సందీప్? మెహతా ధర్మాసనం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుపై బీఆర్?ఎస్ నేత దాసోజ్ శ్రవణ్ స్పందించారు. గతంలో ఇచ్చిన ఆదేశాలను సవరిస్తున్నట్టు సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. వ్యక్తులకు లాభం జరగడం ప్రధానం కాదన్న ఆయన, వ్యవస్థకు లాభం జరగాలని చెప్పారు.

**ఎక్స్‌లో స్పందించిన కేటీఆర్ :** సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పు అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్?కు చెంపపెట్టని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. గతంలో గవర్నర్ వ్యవస్థను బీజేపీ దుర్వినియోగం చేసి, బీఆర్ఎస్ పంపిన ఇద్దరు ఎమ్మెల్సీ ప్రతిపాదనలకు అడ్డుపడిందని, ఆ తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఆ ప్రక్రియ పెండింగ్?లో ఉండగానే మరో ఇద్దరి పేర్లను సిఫారసు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ నామినేట్ చేసిన బడుగు, బలహీనవర్గాలకు చెందిన దాసోజు శ్రవణ్, సత్యనారాయణల అభ్యర్థిత్వాలకు అడ్డుతగిలిన కాంగ్రెస్, బీజేపీల నిజస్వరూపం మరోసారి బట్టబయలైందని వ్యాఖ్యానించారు. రాజ్యాంగంపై ఏమాత్రం గౌరవం లేని ఈ రెండు ఢిల్లీ పార్టీల అప్రజాస్వామిక విధానాలు ఎంతమాత్రం సాగనివ్వమని చాటిచెప్పిన న్యాయవ్యవస్థకు బీఆర్ఎస్ పక్షాన శిరస్సు వంచి సలాం చేస్తున్నట్లు ఎక్స్?లో కేటీఆర్ తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో
# అప్రమత్తంగా ఉండండి

- వరద ప్రవాహాలను ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రజలకు తక్షణ సమాచారం
- రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



**అమరావతి,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. బుధవారం సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు మంత్రులు వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, సీఎస్ విజయానంద్ తదితరులు హాజరయ్యారు. విపత్తు నిర్వహణ, వ్యవసాయం, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు కూడా ఈ అత్యవసర సమీక్షలో పాల్గొన్నారు. వాతావరణ శాఖ సూచనల మేరకు రాగల రెండు మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అప్రమత్తత చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో వాగులు వంకల నుంచి వచ్చే ఆకస్మిక వరద ప్రవాహాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ దిగువన ఉన్న ప్రాంతాలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం కృష్ణా నదిలో రేపటికల్లా 5 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చే అవకాశం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుంచి 3.09 లక్షల క్యూసెక్కుల నీరు 35 గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నామని తెలిపారు. కాలువలకు 5 వేల క్యూసెక్కుల మేర నీరు విడిచిపెట్టినట్టు అధికారులు సీఎంకు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ప్రకాశం బ్యారేజికి దిగువన ఉన్న ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. మరోవైపు ఎగువన నాగార్జునసాగర్, పులిచింతల గేట్లను కూడా ఎత్తినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీటిని తక్షణం తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

**వరద నీటిని సద్వినియోగం చేయండి..** ఎగువ నుంచి వస్తున్న నీటిని సద్వినియోగం చేసుకునేలా రోజుకు నాలుగు టీఎంసీల చొప్పున తరలించి సోమశిల, కండలేరు ప్రాజెక్టులను నింపాలని సీఎం ఆదేశించారు. వరద నీటిని వృధాగా సముద్రంలోకి పోనీయకుండా సద్వినియోగం చేసుకునేలా సమర్ధ నీటి నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. మైలవరం సహా ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షం బుడమేరు, వెలగలేరులకు పెద్ద ఎత్తున వస్తోందని.. ఈ నీరు కృష్ణా నదిలోకి డిశ్చార్జి చేస్తున్నట్టు తెలిపారు. బుడమేరు డైవర్షన్ ఛానల్ పనులు కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్టు వివరించారు. వరద నిర్వహణా పనుల్లో భాగంగా రూ.40 కోట్లతో బుడమేరు- వెలగలేరు యూటీ నిర్మాణాన్ని చేపట్టేందుకు ముఖ్యమంత్రి అనుమతి మంజూరు చేశారు.

**గండ్లు పడకుండా గట్లు పటిష్ట పర్చాలి..** మరోవైపు భారీవర్షం కారణంగా కొండవీటి వాగు, పాల వాగులకు వస్తున్న నీటిని కృష్ణా నదిలోకి నాలుగు పంపుల ద్వారా నీటిని ఎత్తి పోస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వర్షకాల సీజన్ లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాలువల్లో నీటి ప్రవాహాలు సక్రమంగా వెళ్లేందుకు వీలుగా గుర్రపు డెక్క, తూడును తొలగించాలని ముఖ్యమంత్రి జలవనరులశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో వర్షాల పరిస్థితిపై ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లు కూడా అప్రమత్తంగా ఉండి రైతులకు తక్షణ సమాచారం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో భూగర్భ జలాలను రీఛార్జి చేసేలా నిర్మాణాలను చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. పంచాయతీరాజ్, అటవీశాఖ అధికారులు ఆయా ట్రెంచ్ లను ఎక్కడెక్కడ చేపట్టాలో ప్రణాళిక చేసుకోవాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ట్రెంచ్ లను తవ్వేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

# భూధార్ నెంబర్ల కేటాయింపునకు ప్రణాళికలు రూపొందించాలి....

- మ్యుటేషన్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి...
- వినియోగదారులకు సౌకర్యవంతంగా ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం....
- రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** రాష్ట్రవ్యాప్తంగా భూములకు భూధార్ నెంబర్ల కేటాయింపునకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వారసత్వ, ఇతర మ్యుటేషన్లకు సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సీఎం సూచించారు. లైసెన్డ్ సర్వేయర్లు సర్వే చేసిన అనంతరం రెగ్యులర్ సర్వేయర్లు వాటిని స్క్రూటినీ చేసేలా చూడాలని ఆదేశించారు. కోర్ అర్బన్ ఏరియాలో నూతనంగా నిర్మించనున్న 10 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నమూనాలను సీఎం పరిశీలించారు. ప్రతి కార్యాలయంలో పార్కింగ్, క్యాంటీన్, ఇతర మౌలిక వసతులు ఉండాలని.... కార్యాయాలూ పూర్తిగా ప్రజలకు స్నేహపూర్వక వాతావరణంలో... సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని సీఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈనెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి వారికి సూచించారు. హైదరాబాద్ నగరంలోని హౌసింగ్ బోర్డుతో జాయింట్ వెంచర్‌గా ఉన్న ప్రాజెక్టుల్లోని సమస్యలను త్వరగా పరిష్కరించాలని సీఎం అధికారులకు సూచించారు. సమీక్షలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం ముఖ్య కార్యదర్శులు వి.శేషాద్రి, కె.ఎస్.శ్రీనివాసరాజు, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సీసీఎల్ఏ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేస్తాం

- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్
- సేవాభావం కలిగిన వ్యక్తి డాక్టర్ హరిప్రసాద్ -ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు
- మైలవరంలో శ్రీ మహాదేవ్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్, శాసనసభ్యులు కృష్ణప్రసాదు



**మైలవరం,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ మహాదేవ్ హాస్పిటల్ ను మంత్రి సత్య కుమార్ యాదవ్, స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఓటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చాలావరకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. మైలవరం వంటి మారుమూల ప్రాంతంలోనూ కార్పొరేట్ స్థాయి హాస్పటల్ ను స్థాపించి ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న ఆలోచన డాక్టర్ హరిప్రసాద్ కి రావటం అభినందనీయమన్నారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ డాక్టర్ హరిప్రసాద్ సేవాభావం కలిగిన వైద్యులన్నారు. కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రిని తన సొంత ప్రాంతమైన మైలవరం నడిబొడ్డున నిర్మించడం శుభ పరిణామం అన్నారు. మైలవరం పరిసర ప్రాంత ప్రజలకు ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద మరింత సేవా దృక్పథంతో వైద్యసేవలు అందించా లని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, డాక్టర్ హరిప్రసాద్ కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేనెల 15 నాటికి జిల్లాల పేర్లు సరిహద్దుల మార్పులపై జీవోఎం నివేదిక

- ఈనెల 29, 30 తేదీల్లో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో మంత్రుల పర్యటన
- ప్రజా ప్రతినిధులు, ప్రజల నుండి వినతుల స్వీకరణ
- వినతులు ఇచ్చేందుకు సెప్టెంబర్ 2 ఆఖరు తేదీ



**అమరావతి,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పులపై వచ్చే నెల 15 తేదీ నాటికి తమ నివేదిక సీఎం చంద్రబాబుకు సమర్పించాలని మంత్రుల బృందం(జీవోఎం) నిర్ణయించింది. రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తోపాటు ఏడుగురు మంత్రులతో ఏర్పాటైన జీవోఎం తొలిసారిగా బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో భేటి అయ్యింది. ఈ సమావేశానికి మంత్రి అనగానితోపాటు మంత్రులు పి.నారాయణ, వంగలపూడి అనిత, బిసి జనార్దన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ తోపాటు రెవెన్యూ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. డిసెంబర్ 31లోగా జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పుల ప్రక్రియ మొత్తంగా ముగించాల్సి ఉన్నందున జీవోఎం తన నివేదికను సెప్టెంబర్ 15వ తేదీ నాటికి సీఎం చంద్రబాబు నాయుడుకి అందజేస్తుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గత ప్రభుత్వం జిల్లాల పునర్విభజన సక్రమంగా చేయని కారణంగా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వాటన్నింటిని సరిచేసేందుకే జీవోఎంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 29, 30 తేదీల్లో మంత్రుల బృందం రెండు గ్రూపులుగా ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో పర్యటిస్తుందని, ఆ సమయంలో ప్రజాప్రతినిధులు, ప్రజల నుండి వినతులు స్వీకరిస్తామని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం వద్దకు వచ్చిన అనేక సూచనలపై చర్చించామని, రానున్న కాలంలోనూ వినతులు స్వీకరించి వాటన్నింటినీ క్రోడీకరించి సెప్టెంబర్ 15వ తేదీ నాటికే నివేదికను సీఎంకు అందజేస్తామని చెప్పారు. ప్రజలు ఇప్పటి నుండే కలెక్టర్లకు తమ వినతులను ఇవ్వొచ్చునని, వినతులు ఇచ్చేందుకు సెప్టెంబర్ 2 అఖరు తేదీ అని చెప్పారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పుల తోపాటు కొత్త జిల్లాల ఏర్పాటు అంశాన్ని కూడా జీవోఎం పరిశీలిస్తుందని చెప్పారు. అయితే నియోజకవర్గాలతో జీవోఎంకు సంబంధం లేదని, వాటి జోలికి పోవడం లేదని అన్నారు. పరిపాలనా సౌలభ్యం, ప్రజలకు అందుబాటులో ఉండటం, ప్రభుత్వానికి ఆదాయం పెరగడం లక్ష్యంగా తమ సూచనలు ఉంటాయని చెప్పారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా కేంద్రాలతోపాటు గిరిజనులకు అందుబాటులో ఉండేవిధంగా రెండు గిరిజన ప్రాంతాలను కూడా మంత్రుల బృందం పర్యటించి వారి నుండి అభిప్రాయాలు తీసుకుంటుందని చెప్పారు.

# 'హర్ ఘర్ తిరంగా' ప్రచార ఉద్యమం...

- న్యూఢిల్లీలోని తన నివాసంలో మువ్వన్నెల జెండాను ఎగరేసిన కేంద్ర హెూం, సహకార శాఖ మంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** 'హర్ ఘర్ తిరంగా' ప్రచార ఉద్యమంలో భాగంగా కేంద్ర హెూం, సహకార శాఖ మంత్రి అమిత్ షా న్యూఢిల్లీలోని తన నివాసంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఇచ్చిన ఒక సందేశంలో అమిత్ షా ఇలా పేర్కొన్నారు.. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో మొదలుపెట్టిన 'హర్ ఘర్ తిరంగా' ప్రచార ఉద్యమం ఇవాళ ఒక ప్రజా ఉద్యమంగా మారిపోయింది. దేశభక్తి భావనను బలపరచడంతో పాటు, దేశప్రజలనందరినీ ఏకతాబంధంలో పెనవేయడానికి ఉద్దేశించిన ఉద్యమమిది. త్యాగం, తపస్సు, అంకిత భావాలతో ఎందరో స్వాతంత్ర్య సమర యోధులు స్వతంత్ర భారతదేశాన్ని ఆవిష్కరించాలన్న కలను నిజం చేశారు. ఈ దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగాను, అత్యుత్తమ దేశంగాను తీర్చిదిద్దాలని 140 కోట్ల మంది భారతీయులు దృఢ సంకల్పంతో ఉన్నారనీ కేంద్ర మంత్రి అమిత్ షా పేర్కొన్నారు.

# అమరావతిలో మరో ఐటీ కంపెనీ 'బాన్‌బ్లాక్ టెక్నాలజీ' ప్రారంభం

- గన్నవరంలోని మేథా పార్క్‌లో 5 వేల చదరపు అడుగుల స్థలంలో ఏర్పాటు
- లాంఛనంగా ప్రారంభించిన సీఈవో సౌరి గోవిందరాజన్
- కొత్త ఐటీ కంపెనీ ఏర్పాటు ద్వారా 300 మందికి ఉద్యోగాలు
- ఫార్మా, హెల్త్, ఆటోమేటివ్, రిటైల్, ఆహార రంగాల్లో సేవలు
- స్త్రీ శక్తి పథకం ప్రారంభం సందర్భంగా బాన్‌బ్లాక్ పైలట్ ప్రాజెక్ట్
- స్పాట్‌బస్ పరికరంతో ప్రయాణికులకు భద్రత, ట్రాకింగ్ సేవలు
- త్వరలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తాం : సీఈవో గోవిందరాజన్



**అమరావతి, ఆగష్టు 13 (వార్తాప్రభ) :** అమరావతిలోని మరో ఐటీ కంపెనీ కొలువుదీరింది. కేసరపల్లి ఏపీఐఐసీ- ఏస్ అర్బన్ హైటెక్ సిటీలోని మేథ టవర్ ఒకటవ అంతస్తులో బాన్‌బ్లాక్ టెక్నాలజీస్ సంస్థను ఏర్పాటు చేసినట్లు సీఈవో సౌరి గోవిందరాజన్ వెల్లడించారు. ఈ కంపెనీ ద్వారా సుమారు 300 ఉద్యోగాలు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. బాన్‌బ్లాక్ కంపెనీ ఫార్మా, హెల్త్, ఆటోమేటివ్, రిటైల్, ఆహార రంగాల్లో సేవలందించనున్నట్లు తెలిపారు. త్వరలోనే బాన్‌బ్లాక్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను సైతం ఏర్పాటు చేయనున్నట్లు సీఈవో స్పష్టం చేశారు. వినూత్న ఆవిష్కరణలకు చిరునామాగా మారిన బ్లాక్ చైన్ కంపెనీలలో బాన్‌బ్లాక్ సంస్థ మొదటి పది సంస్థల్లో ఒకటిగా నిలిచిందన్నారు. అమెరికాలో వేగంగా వృద్ధి సాధిస్తున్న బాన్‌బ్లాక్‌ను ఆంధ్రప్రదేశ్‌లోనూ విస్తరించడం గర్వంగా ఉందని సీఈవో గోవిందరాజన్ తెలిపారు. తమ కస్టమర్లకు తక్కువ సమయంలో నాణ్యమైన సాఫ్ట్ వేర్ సేవలను ఎక్కువ ఖర్చులేకుండా అందించడమే తమ లక్ష్యమన్నారు. పది మంది కూర్చునే విధంగా బోర్డు రూమ్, చర్చలు, సమావేశాలకు మరో పెద్ద గది, ఇద్దరు మేనేజర్లు కూర్చునే విధంగా క్యాబిన్లు, 60 వర్క్ స్టేషన్లు, ఒక సెక్యూర్ సర్వర్ రూమ్, ఉద్యోగుల సౌకర్యార్థం రిసెప్షన్, ప్రైవేట్ ప్యాంట్రీ వంటి వసతులతో కార్యాలయాన్ని తీర్చిదిద్దామని సీఈవో తెలిపారు. సంస్థ ఏర్పాటులో ప్రభుత్వ సహకారం, ప్రోత్సాహం మరువలేనివన్నారు. ఈ కంపెనీ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్ చైన్, ఐఓటీ ప్రాజెక్టుల విషయంలో కస్టమర్లకు సంతృప్తికర సేవలందిస్తామన్నారు.

**స్త్రీ శక్తి పథకం ప్రారంభం సందర్భంగా బాన్‌బ్లాక్ పైలట్ ప్రాజెక్ట్..** స్త్రీ శక్తి పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆగస్ట్ 15వ తేదీన ప్రారంభిస్తున్న సందర్భంగా బాన్‌బ్లాక్ టెక్నాలజీస్ రూపొందించిన 'స్పాట్ బస్ ఐవోటీ డివైజ్'ను పైలట్ ప్రాజెక్టు కింద ఆర్టీసీ బస్సుల్లో అమరుస్తున్నట్లు సీఈవో గోవిందరాజన్ వెల్లడించారు. విజయవాడ, గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, తిరుపతి ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, హెూంమంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతులమీదుగా ప్రారంభించే బస్సుల్లో ఈ డివైజ్ లు పని చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# డ్రగ్స్ జోలికెళ్లొద్దు

● లక్ష్య సాధన దిశగా అడుగులేయండి ● ఎన్డీపీఎస్ చట్టంపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలి
● యునైటెడ్ కాలేజీ ఫస్ట్ ఇయర్ విద్యార్థుల స్వాగతోత్సవం 'సంయుక్త'లో ఈగల్ అధిపతి, ఐజీ ఆకే రవికృష్ణ
● యునైటెడ్ విద్యార్థులతో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ ● సృజనాత్మకంగా, స్ఫూర్తిదాయకంగా విద్యార్థుల కళా ప్రదర్శనలు ● కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయవాడ డీసీపీ కె.జి.వి. సరిత, ఈగల్ ఎస్పీ కె. నగేష్ బాబు





**విజయవాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** విద్యార్థులు మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన దిశగా అడుగులేయాలని ఈగల్ అధిపతి, ఐజీ ఆకే రవికృష్ణ అన్నారు. యునైటెడ్ హోటల్ మేనేజ్మెంట్ కాలేజీ ఫస్ట్ ఇయర్ విద్యార్థుల స్వాగత కార్యక్రమాన్ని 'సంయుక్త' పేరుతో బుధవారం నిర్వహించారు. గవర్నరుపేట మాకినేని బసవపున్నయ్య ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఐజీ ఆకే రవికృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులతో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ.. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని రవికృష్ణ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాలు, గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అటువంటి దుర్వ్యసనాల బారినపడితే జీవితం అంధకారంగా మారుతుందని హెచ్చరించారు. నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్స్టాన్సెస్ (ఎన్డీపీఎస్) చట్టం పట్ల విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కేసుల్లో పట్టుబడిన వారికి 20 ఏళ్ల వరకు జైలుశిక్ష, రూ. 2 లక్షల వరకు జరిమానా విధించబడతాయని చెప్పారు. విద్యార్థులపై ఈ చట్టం కింద కేసు నమోదైతే జీవితం అంధకారంగా మారుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల వినియోగానికి, సరఫరాకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం, విజయవాడ డీసీపీ కె.జి.వి. సరిత మాట్లాడుతూ.. జీవితంలో స్థిరపడి తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని, దేశ ప్రగతికి కృషి చేయాలని అన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం విద్యా సంస్థల నిర్వాహకులు, విద్యార్థులు ముందుకు రావాలని కోరారు. ఈగల్ ఎస్పీ కె. నగేష్ బాబు ప్రసంగిస్తూ.. ఆతిథ్య రంగంలో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అపారమైన ఉపాధి అవకాశాలున్నాయని, ఈ రంగాన్ని కెరీర్ గా ఎంచుకున్న



యునైటెడ్ కాలేజీ విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తు ఉంటుందని అన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్ లక్ష్య సాధనలో విద్యార్థులే కీలకమని నగేష్ బాబు పేర్కొన్నారు. యునైటెడ్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ అబ్దుల్ రజాక్ ప్రసంగిస్తూ.. తమ విద్యార్థులందరూ ఐక్యంగా అభివృద్ధి సాధించాలనే సంకల్పంతో, ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశామన్నారు. యునైటెడ్ అనే తమ కళాశాల పేరుకు సంస్కృత అర్థమైన 'సంయుక్త'గా ఈ కార్యక్రమానికి నామకరణం చేశామని వివరించారు. విద్యార్థుల్లోని కళా నైపుణ్యాలను వెలికితీసి, వారిని బహుముఖ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దటమే 'సంయుక్త' లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గెస్ట్ ఫ్యాకల్టీ అబ్దుల్ రెహమాన్, యునైటెడ్ కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కరీమా, ప్రిన్సిపాల్ జగదీష్ జంపన, ఈవెంట్ మేనేజర్ ఉష, ఈగల్ ఇన్స్పెక్టర్ ఎం. రవీంద్ర, ఎస్సై ఎం. వీరాంజనేయులు, యునైటెడ్ కళాశాల ఫ్యాకల్టీ బృందం, లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ఇటీవల ఐపీఎస్ హోదా పొందిన ఎస్పీ నగేష్ బాబును యునైటెడ్ కాలేజీ యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశ భక్తి చాటాలి: తురగా సూర్యారావు



**కాకినాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటాలని పోస్టల్ శాఖ విశ్రాంతి ఉద్యోగి తురగా సూర్యారావు పేర్కొన్నారు. రమణయ్య పేట అడబాల ట్రస్టు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు నుండి 15 వరకు ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయాలని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం ఎందరో త్యాగమూర్తులు ప్రాణత్యాగం చేశారని వారి పోరాట స్ఫూర్తిని స్మరించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని సూర్యారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, అడబాల రత్నప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, , ఎస్ శ్రీ నగేష్, ప్రసాద్ నాయుడు,బుద్ధరాజు సత్యనారాయణ రాజు, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ధన్వంతరి వనం లో "కర్పూరం" మొక్క నాటిన కలెక్టర్



**విజయవాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** ఒన్ ఎర్త్ – ఒన్ లైఫ్ ఆధ్వర్యంలో, కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ధన్వంతరి వనం లో ఔషధ మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా, ఈరోజు "కర్పూరం" మొక్కను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మశ స్వయంగా నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మశ మాట్లాడుతూ ఒన్ ఎర్త్ – ఒన్ లైఫ్ టెర్రస్ గార్డెన్ గ్రూప్ వారు కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ధన్వంతరి వనం కార్యక్రమంలో భాగంగా "కర్పూరం మొక్క" నాటడం అభినందనీయమని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో మిద్దె తోటల ప్రోత్సాహంలో, అలాగే నగరాన్ని కాలుష్య రహిత నగరంగా మార్చే స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో ఈ గ్రూప్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. వీరి సేవలకు పూర్తి సహకారం అందిస్తానని, రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలలో భాగస్వామ్యం కల్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ.ఈ – ఓ.ఎల్. గ్రూప్ అడ్మిన్స్ లీలాకుమారి ఏలూరి, అరికపూడి సురేష్, కో –అడ్మిన్స్ సత్తి వీరవనిత, తోట కృష్ణవేణి, అమీన్, మద్దిరాల కమలాకరరావు, తిరునవల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్



**విజయవాడ, ఆగష్టు 13 (వార్తాప్రభ) :** రోస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో గుణదల టవర్ హిల్ పైకి జాతీయ జెండాతో ట్రెక్కింగ్ మరియు కొండపై విత్తన బంతులు (సీడ్ బాల్స్) వేసే కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు, విద్యార్థులు, టెర్రస్ గార్డెన్ గ్రూప్ సభ్యులు పాల్గొంటారు. ఈ కార్యక్రమ పోస్టర్‌ను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మశ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వన్ ఎర్త్ వన్ లైఫ్ అడ్మిన్స్, కో ఎడ్మిన్స్ మరియు వాలంటీర్స్ టీం పాల్గొన్నారు.

## జాతీయస్థాయి అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ -2025 పోటీలకు ఎంపికైన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి



**కాకినాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ కళాశాలలో బి.ఎస్.సి. డేటా సైన్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పి.వేద సంహిత ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ జూనియర్ అంతర జిల్లాల అథ్లెటిక్ చాంపియన్ షిప్ – 2025 పోటీలలో షాట్ పుట్ డిస్కస్ త్రో పతకాలు సాధించి, జాతీయస్థాయి చాంపియన్ షిప్– 2025 పోటీలకు ఎంపికైనట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ జూనియర్ అంతర జిల్లాల అథ్లెటిక్ చాంపియన్ షిప్ – 2025 పోటీలు చీరాలలో గల వీఆర్ఎస్, వై ఎన్ ఆర్ కళాశాల క్రీడా మైదానంలో ఈనెల 9 నుండి 11వ తేదీ వరకు జరిగాయి. ఈ పోటీలలో అండర్–20 కేటగిరీలో ఆదిత్య డిగ్రీ కళాశాలలో డేటా సైన్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పి.వేద సంహిత షాట్ పుట్ విభాగంలో 10.52 మీటర్లు విసిరి ప్రథమ స్థానం, డిస్కస్ త్రో లో 24.71 మీటర్లు విసిరి ద్వితీయ స్థానంలో నిలిచి బంగారు, రజిత పతకాలను సాధించడమే కాకుండా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు విద్యార్థిని అభినందించి మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు విద్యా సాంస్కృతిక అంశాలతో పాటు క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, క్రీడలు మానసిక ఆనందానికి, శారీరక దృఢత్వానికి దోహద పడతాయాని అన్నారు. జాతీయ స్థాయిలో చక్కని ప్రతిభ కనబరచి బంగారు పతకం సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి,అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జి మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి టి.తేజేశ్వరరావు, తల్లిదండ్రులు బంగారు పతకం సాధించిన పి. వేద సంహితను అభినందించారు.

## ప్రమాద స్థాయిలో ఇళ్లలోకి నీరు చేరకుండా ఎమ్మెల్యే ఆదేశం తో అప్రమత్తం అయ్యిన అధికారులు

● తెల్లవారి నాలుగు గంటలకే ఎమ్మెల్యే అందుబాటులో రావటం, సమస్య పరిష్కారం చేయడం పట్ల స్థానికుల హర్షం
● ప్రజలు ఇబ్బంది పడకుండా సమస్య తక్షణమే పరిష్కరించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలుపుతున్న ప్రజలు

**విజయవాడ సెంట్రల్,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** బుడమేరు మధ్యకట్ట 30వ డివిజన్ విజయ దుర్గా నగర్ ప్రాంతంలో వర్షం నీరు అధికంగా రావడం వలన ఇళ్లలోకి నీరు వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెల్లవారు జామున 4 గంటల 30నిముషాలు కు సెంట్రల్ నియోజక వర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు కి ఫోన్ చేసి తెలియ చేయడం జరిగింది. ఎమ్మెల్యే వెంటనే స్పందించి బుడమేరు ఏ.ఈ. రాజశేఖర్ కి, మరియు ఇరిగేషన్ కి, మలేరియా డిపార్ట్మెంట్, బెనర్జీ కి, సానిటేషన్ సిబ్బంది కి వెంటనే ఫోన్ చేసి, అధికారులను అప్రమత్తం చేసినారు. వారు వెంటనే స్పందించారు. 5 గంటలకల్లా



అధికారులు, సిబ్బంది ఆ ప్రాంతానికి హాజరై, విజయదుర్గానగర్ బ్రిడ్జి వద్ద తూటికాడ ను తొలగించారు.కె ఎల్ రావు కాలనీ లో వున్న లాకులను ఎత్తించి, నీటిని ఏలూరు కాలవకు వదిలి, ప్రజలు ఇబ్బందులు పడకుండా చేశారు. ఈ కార్యక్రమం లో నార్త్ ఎమ్మార్వో, బుడమేరు రాజశేఖర్ , వారి సిబ్బంది, హెల్త్ ఆఫీసర్, ఏ ఎం ఓ,మలేరియా డిపార్ట్మెంట్, బెనర్జి వారి సిబ్బంది శానిటేషన్, ఇన్స్పెక్టర్, వారి సిబ్బంది, పాల్గొని సమస్యను,పరిష్కారం చేశారు. తెల్లవారు జామున 4గంటల 30 నిముషాలకు ఫోన్ చేసిన వెంటనే ఫోన్ ఎత్తి సిబ్బందిని పంపి, సమస్య ను పరిష్కరించిన ఎమ్మెల్యే బోండా ఉమా కి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గరిమెళ్ల చిన్నా, గొర్రెల అశోక్,లక్కిశెట్టి కనకరావు, జి సతీష్,చిన్నోడు, జల్లా,రాంతేజ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద రోగులకు సిఎంఆర్ఎఫ్ ద్వారా చేయూత : యార్లగడ్డ





**గన్నవరం,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** పేద రోగులకు మెరుగైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా ప్రభుత్వం చేయూతనందిస్తుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే యార్లగడ్డ సిఫార్సు మేరకు గన్నవరం గ్రామానికి చెందిన చిలుకూరి విజయ స్వప్న కు రూ. 3లక్షలు, బుద్ధవరం గ్రామానికి చెందిన పోతునూరు వెంకట రంగారావుకు రూ. 2.94లక్షలు, గొల్లనపల్లి గ్రామానికి చెందిన రితికా రెడ్డి కి రూ. 1.72 లక్షలు చొప్పున మొత్తం 109 మంది రోగులకు వైద్యచికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నుండి రూ.62.48 లక్షల చెక్కులు, ఎల్ఓసిలు మంజూరు కాగా మంగళవారం రాత్రి రోగుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే యార్లగడ్డ చేతుల మీదుగా అందచేశారు. మంగళవారం రాత్రి గన్నవరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో యార్లగడ్డ మాట్లాడుతూ కార్పొరేట్ వైద్యం ఖరీదుగా మారిన ప్రస్తుత తరుణంలో రోగులకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నట్లు చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలోని రోగులకు పెద్ద ఎత్తున సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయిస్తున్నట్లు యార్లగడ్డ తెలిపారు. అత్యవసర వైద్య సేవల కోసం ఎల్ఓసి లను ఇప్పిస్తున్నట్లు చెప్పారు. రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గన్నవరం, బాపులపాడు, విజయవాడరూరల్ మండల టిడిపి అధ్యక్షులు వరుసగా గూడపాటి తులసి మోహన్, దయల రాజేశ్వరావు, గొడ్డళ్ల చిన్న రామారావు, గన్నవరం ఏఎంసి ఉపాధ్యక్షులు కొండేటి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు చిరుమామిళ్ల సూర్యం, ఆళ్ల గోపాలకృష్ణ, వేగిరెడ్డి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరంను ఎన్టీఆర్ జిల్లాలో కలపాలి : ఏం.ఎల్. ఏ.యార్లగడ్డ

**గన్నవరం,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** విజయవాడకు సమీపంలో ఉన్న గన్నవరంను కృష్ణాజిల్లా నుంచి వేరుచేసి ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు విజ్ఞప్తి చేశారు. బుధవారం విజయవాడ ఇరిగేషన్ కాంపౌండ్ లోని రైతు శిక్షణ కేంద్రంలో జరిగిన జిల్లా సమీక్ష మండలి సమావేశానికి హాజరైన ఇన్చార్జి మంత్రి సత్య కుమార్ యాదవ్ జిల్లాల పునర్విభజన పేర్లు, సరిహద్దుల మార్పు కోసం



ఏర్పాటు చేసిన శాసనసభ ఉప కమిటీ లో సభ్యులుగా ఉన్నందున ఈమేరకు సత్యకుమార్ కు యార్లగడ్డ వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన జరిగిన సమయంలో భోగోళికంగా విజయవాడ ను ఆనుకొని ఉన్న గన్నవరం మండలాన్ని మచిలీపట్నం కేంద్రంగా ఉన్న కృష్ణాజిల్లాలో కలపటం వల్ల జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు ప్రజలకి ఇబ్బందికరంగా మారిందన్నారు. జిల్లాల పునర్విభజనలో జరిగిన పొరపాట్లను సరిదిద్దేందుకు ప్రభుత్వం పూనుకున్నందున, విజయవాడ పేరుతో అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న గన్నవరం మండలాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని, ఉంగుటూరు, బాపులపాడు మండలాలను ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ఆయన కోరారు. అదేవిధంగా విజయవాడలో ఉన్న విజయవాడ రూరల్ మండలాన్ని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్లో విలీనం చేయాలని సూచించారు. ఎన్టీఆర్ పుట్టిన నిమ్మకూరు కృష్ణాజిల్లాలో ఉందని కానీ విజయవాడకు ఎన్టీఆర్ జిల్లాగా పేరు పెట్టడం సరికాదన్నారు. ప్రస్తుతం ఉన్న కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ జిల్లా గాను ఎన్టీఆర్ జిల్లాను కృష్ణాజిల్లా గాను ఈ రెండు జిల్లాల పేర్లు మార్పు చేయాలని యార్లగడ్డ ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా సమీక్షా మండలి సమావేశాలకు డిసిసి బ్యాంక్ చైర్మన్లను ఆహ్వానించాలని తద్వారా సహకార సంఘాల్లో రైతుల ఇబ్బందులను చర్చించేందుకు వీలుంటుందని యార్లగడ్డ పేర్కొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

● రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి
● జిల్లాలో 1,60,968 మంది రైతులకు రూ.107.08 కోట్ల రూపాయలు అన్నదాత సుఖీభవ నిధులు జమచేసిన ప్రభుత్వం
● అర్హత ఉన్న ప్రతి ఒక్క రైతుకు అన్నదాత సుఖీభవ పథకం అందిస్తాం



**నూజివీడు,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** రైతుల అభ్యున్నతి, వ్యవసాయ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి పత్రికా ముఖంగా తెలిపారు. రైతులకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ శాఖ పనిచేయాలన్నారు. మంత్రి వర్యులు మాట్లాడుతూ రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, పంట ఉత్పాదకతను మెరుగుపరచేందుకు, మార్కెట్ సౌకర్యాలను విస్తరించేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. ఇటీవలే రైతులకు అన్నదాత సుఖిభవ పథకాన్ని అమలు చేశామన్నారు. జిల్లాలో 1,60,968 మంది రైతులకు రూ.107.08 కోట్ల రూపాయలు అన్నదాత సుఖీభవ నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. పంటల పెట్టుబడి ఖర్చుల కోసం ఈ పథకం నగదు ఉపయోగపడ్డాయని రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆనందం వ్యక్తం చేయటం సంతోషంగా ఉందన్నారు.నూజివీడు నియోజకవర్గంలో సుమారు,35,529 మంది రైతులకు గాను రూ.23.64 కోట్లు అన్నదాత సుఖీభవ నిధులు జమచేసామని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని మంత్రి పేర్కొన్నారు. అర్హత కలిగి అన్నదాత సుఖీభవ అందని రైతులు స్థానికి అగ్రికల్చర్ అధికారులను సంప్రదించి తమ ఇబ్బందులు తెలియజేయాలన్నారు. ఏమైన సాంకేతిక ఇబ్బందుల ఉంటే వెంటనే పరిష్కరించి రైతులకు నిధులు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశించిన మంత్రి.

## సొంతింటి కల సాకారం చేయాలి: కలెక్టరు ఆర్. మహేష్



**అమలాపురం,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** పేదోళ్ల ఇంటికి భరోసాగా గృహ నిర్మాణ సంస్థ నిలిచి సొంత ఇంటి కలను సాకారం చేయాలని జిల్లా కలెక్టరు ఆర్ మహేష్ కుమార్ గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లను ఆదేశించారు. కలెక్టరేట్లో జిల్లా కలెక్టరు ఆర్ మహేష్ కుమార్ అధ్యక్షతన, గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించి గృహ నిర్మాణాల పురోగతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 41,366 గృహాలు మంజూరు కాగా వీటిలో 19,796 గృహాల నిర్మాణాలు పూర్తి కాబడ్డాయన్నారు. వీటిలో మిగిలిన గృహాలలో ఈ నెలాఖరు నాటికి 1,150 గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. భీమ్ స్థాయిలో ఉన్న 12,571 గృహాల నిర్మాణాలను డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలన్నారు. రాష్ట్రానికి నూతనంగా 3 లక్షల గృహాలు మంజూరు కాగా వీటిలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు 9,155 గృహాలను కేటాయించారన్నారు. అందులో ఇప్పటి వరకు 7241 గృహాల నిర్మాణాలు ప్రారంభించబడి గృహ నిర్మాణాల పురోగతిలో కోనసీమ జిల్లా రెండో స్థానంలో నిలిచిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందరికీ ఇండ్లు పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో 3, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు భూమిని కేటాయించడం జరుగు తుందన్నారు. పిఎంఏ వై 2.0 కింద బిపిఎల్ కుటుంబాలు ఈ అవకాశాన్నీ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పూర్వపు లబ్ధి పొంది ఉండకుండా ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సొంత ఇంటి స్వప్నాన్ని సాకారం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ పిడి నరసింహారావు ఈఈ లు,డిఈ లు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## తిరువూరు నియోజకవర్గ అభివృద్ధి పై చర్చ




**తిరువూరు,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** విజయవాడ కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన DRC మీటింగ్ లో గౌరవ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు & జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ , విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని ) , జిల్లా లోని వివిధ నియోజకవర్గాల శాసన సభ్యులతో కలిసి పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సమావేశములో తిరువూరు నియోజకవర్గం లో చేపట్టవలసిన అభివృద్ధి పనులు గురించి చర్చ వినగడప కట్టలేరు వంతెన నిర్మాణం,కృష్ణ జలాలు నియోజకవర్గానికి అందించేందుకు చేపడుతున్న పనులు, వర్షాకాలంలో ప్రజలు అనారోగ్యానికి గురి అవ్వకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలు,మరియు తిరువూరు పట్టణ పరిధిలోని దేవ సముద్రం నందు మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం మరియు పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ఈ సమావేశములో చర్చించడం జరిగినది.

## డ్రైనేజీ పనులు పరిశీలన

**తిరువూరు,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** 19వ వార్డు రాజుపేట... మేదర్ బజార్ అక్కపాలెం మెయిన్ రోడ్ వెళ్ళేటటువంటి ప్రధాన రహదారి పక్కన ఉన్నటువంటి మల్లమ్మ చెరువు మెయిన్ డ్రైనేజీ వాల్ కూలిపోవడంతో గౌరవ శాసనసభ్యులు శ్రీ కోలికపూడి. శ్రీనివాసు రావు ఆదేశానుసారం డ్రైనేజీని నిర్మించడం జరుగుతుంది. ఈ యొక్క పనులను గౌరవ తిరువూరు మున్సిపల్ చైర్ పర్సన్ కోలికపోగు. నిర్మల గారు, వార్డు కౌన్సిలర్ పరసా. సత్యనారాయణ మరియు టిడిపి నాయకులు చంటి, పాలెం.రేవంత్ పర్యవేక్షించడం జరిగింది.



# ఆమనగల్‌లో బిసి బాలుర వసతి గృహానికి రేపు శంకుస్థాపన.

**ముఖ్యఅతిథిగా పాల్గొననున్న ఎంపీ మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.**



**ఎల్బీనగర్/ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి):**ఆమనగల్ పట్టణంలో సిఎస్ఆర్ నిధులతో రూ.4కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీసీ బాలుర వసతి గృహానికి రేపు14 గురువారం ఉ. 9 గంటలకు ఎంపీ డా. మల్లు రవి, ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి కలిసి శంకుస్థాపన చేయనున్నారు. ఆధునిక సదుపాయాలతో, విద్యార్థులకు అనుకూల వాతావరణంలో వసతి కల్పించేందుకు ఈ గృహం నిర్మించబడనుంది. కార్యక్రమానికి జిల్లా నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు,మీడియా ప్రతినిధులు హాజరు కావాలని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి శేఖర్ విజ్ఞప్తి చేశారు.

## కేటీఆర్ స్పూర్తితో భా.ర.స. శ్రేణులు భారీ వర్షాలకు ఇబ్బంది పడుతున్న ప్రజలకు అండగా నిలవండి.

**భా.ర.స. సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పిలుపు**



**శేరిలింగంపల్లి,ఆగష్టు 13 (వార్తాప్రభ):** హైదరాబాద్ లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు జలమయమై,లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వారికి అండగా నిలవాలని భారాస సీనియర్ నేత,శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు.ఈ విపత్కర పరిస్థితుల్లో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు వర్ష బాధితులకు అండగా నిలవాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారని,ఆయన స్పూర్తితో సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పార్టీ శ్రేణులను కోరారు. శేరిలింగంపల్లిలోని హైటెక్ సిటి,చందానగర్ ,మాదాపూర్,శేరిలింగంపల్లి ప్రాంతాలతో పాటు కొండాపూర్,మదీనా గూడ,హఫీజ్ పేట్ లల్లో గులాబీ శ్రేణులు సహాయ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.ఇప్పటికే అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నా లేకపోయినా,ప్రతిపక్షంగా మన బాధ్యత ఎక్కువని,ప్రజలకు అండగా నిలిచేలా ముందుకు రావాలని కోరారు.బీఆర్ఎస్ కార్యకర్తలు వెంటనే వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లి త్రాగునీరు,పాలు,ఆహారం, మందులు,బట్టలు వంటి కనీస అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు.అత్యవసర వైద్య అవసరాల కోసం కూడా అవసరమైనచోట మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.సహాయక చర్యల్లో స్థానిక ప్రభుత్వ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కేటీఆర్ హయాంలోనే హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి చెందిందన్నారు.దాన్ని కొనసాగించడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం అయ్యిందన్నారు. వరద నీరు సరిగా వెళ్లేలా చూడాల్సిన బాధ్యతను మరిచి రాజకీయాలకు మాత్రమే పరిమితం అవుతున్నారని మండిపడ్డారు.ఈ విపత్కర పరిస్థితుల్లో రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అండగా నిలుద్దామని రవీందర్ యాదవ్ సూచించారు.తమ తమ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాల్లో కేటీఆర్ స్పూర్తితో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ఈడీ విచారణకు హాజరైన మంచు లక్ష్మి



**హైదరాబాద్: ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నటి మంచు లక్ష్మి బుధవారం ఈడీ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్ లకు ప్రచారం చేసిన వ్యవహారంలో విచారణకు రావాలని ఇటీవల ఈడీ సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె నేడు దర్యాప్తు సంస్థ కార్యాలయానికి వెళ్లారు. బెట్టింగ్ యాప్ ల నుంచి తీసుకున్న పారితోషికం, కమీషన్లపై ఈడీ అధికారులు మంచు లక్ష్మిని ప్రశ్నిస్తున్నారు. ఇక, ఇప్పటికే ఈ కేసులో నటులు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ, రానాలను ఈడీ అధికారులు ప్రశ్నించారు. ప్రకాశ్ రాజ్ ను 6 గంటలు, విజయ్ దేవరకొండ ను 4 గంటలపాటు విచారించారు.

## సాత్నాల ప్రాజెక్ట్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్,ఎస్పీ

**అదిలాబాద్ ఆగస్టు 13 (వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బుధవారం రోజున సాత్నాల ప్రాజెక్ట్ ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సందర్శించారు

# నో డ్రగ్స్... ఓన్లీ స్టడీస్!!

**● మత్తు వద్దు జీవితం ముద్దు ● కలిసికట్టుగా అడుగు వేద్దాం ● మహమ్మారి మాదకద్రవ్యాలను తరిమికొడదాం ● "సే నో టు డ్రగ్స్" ప్రతిజ్ఞ చేసిన డిగ్రీ స్టూడెంట్స్**

**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 13 (వార్తాప్రభ ప్రతినిధి)** నో డ్రగ్స్... ఓన్లీ స్టడీస్ అని ప్రతిజ్ఞ చేశారు డిగ్రీ స్టూడెంట్స్. ఈ మేరకు బుధవారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ ( "సే నో టు డ్రగ్స్ ) పేరిట కార్యక్రమం నిర్వహించారు ప్రిన్సిపల్, లెక్చరర్లు. ఈ సందర్భంగా విద్యార్థులచే మత్తు వద్దు జీవితం ముద్దు, కలిసికట్టుగా అడుగు వేద్దాం...మహమ్మారి మాదకద్రవ్యాలను తరిమికొడదాం అని నినాదాలు చేయిస్తూ ప్రతిజ్ఞ చేపించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి.కిరణ్మయి మాట్లాడుతూ......చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఎలాంటి పదార్థాలు డ్రగ్స్ కిందకి వస్తాయి వాటికి విద్యార్థులు ఏ విధంగా ఆకర్షితులు అవుతారు అనే అంశాల గురించి విపులంగా వివరించారు. యువత దేశానికి పట్టు కొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి




ఉండాలని సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు తెలియజేశారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయడం ప్రతిష్టాత్మకం

**బిజెపి నేత ఎం రవి కుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి,ఆగష్టు 13 (వార్తాప్రభ ):**79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమం లో భాగంగా మంగళవారం గచ్చిబౌలి డివిజన్‌లోని గోపనపల్లి గ్రామం,మంజీర డైమండ్ హైట్స్ కాలనీలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా యాత్రలో పాల్గొని ప్రతి ఇంటిపై గర్వంగా జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిస్తూ,త్రివర్ణ పతాకాలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశభక్తిని ప్రజల్లో పెంపొందించేందుకు మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ పిలునిచ్చిన విధంగా ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరవేయడం ఎంతో ప్రతిష్టాత్మకమని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో భారతదేశంపై గౌరవం పెరిగేలా చేయాలన్నదే లక్ష్యమన్నారు అన్ని డివిజన్లలో,బూత్ స్థాయిలో తిరంగ యాత్ర విజయవంతం చెయ్యాలని నాయకులు,కార్యకర్తలను కోరారు,తాను కూడా స్వయంగా జాతీయ పతాకాన్ని ఎగురవేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివా సింగ్,సీనియర్ నాయకులు వసంత్ యాదవ్,దయాకర్,స్వామి గౌడ్,సురేందర్ ముదిరాజ్, మహిళా మోర్చ నాయకురాలు వరలక్ష్మి,నరసింహ రావు, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు సామ్రాట్ గౌడ్,కవితా భాయ్, మహిళా మోర్చ డివిజన్ అధ్యక్షురాలు ఉదయ లక్ష్మీ, డివిజన్ నాయకులు బబ్లూ, జితేందర్ సింగ్,రేవతి,శేషి, బెనర్జీ,సత్యనారాయణ,ఆశావరి,శ్రీకాంత్ రెడ్డి,బాలకృష్ణ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమికి మహిళల రికార్డు ప్రయాణాలు

**ఆరు రోజుల్లో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు**
**ఆర్టీసీ బస్సుల్లో 3.68 కోట్ల మంది రాకపోకలు**



**హైదరాబాద్, ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాఖీ పౌర్ణమి సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ బస్సులను మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారు. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా.. అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయి. రాఖీ పండుగ నాడు ఈ నెల 9న 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించగా.. ఈ నెల 11న అత్యధికంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారు. ఒక్కరోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే తొలిసారి. గత ఏడాది రాఖీకి 2.75 కోట్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేయగా.. ఈ ఏడాది 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించారు. గతేడాదితో పోలిస్తే 92.95 లక్షల మంది ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఈ ఏడాది 2.28 కోట్ల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరిగాయి. గత ఏడాదితో పోల్చితే 53 లక్షల కిలో మీటర్లను అదనంగా సంస్థ తిప్పింది. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకైనా రాఖీ పౌర్ణమికి మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుని ఉచితంగా రాకపోకలు సాగించడంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో సోదర, సోదరీమణుల బంధం ఎంత గొప్పదో ఈ రాఖీ గణాంకాలు తెలియజేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. సంస్థ సామర్థ్యాన్ని అంతా ఉపయోగించుకుని రాఖీ పండుగకు రికార్డుస్థాయిలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాఖీ పండుగను త్యాగం చేసి, భారీ వర్షాల్లోనూ నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారని వారి సేవలను కొనియాడారు. విపరీతమైన రద్దీలోనూ మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని విజయవంతంగా అమలు చేశారని ప్రశంసించారు.ముందస్తు ప్రణాళికతో పాటు సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం వల్ల రాఖీ పండుగకు లక్షలాది మంది ప్రయాణికులను క్షేమంగా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చారని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ఈ రాఖీ పండుగ ఆపరేషన్స్ సంస్థలో సరికొత్త రికార్డులను నమోదు చేసిందని, ఈ నెల 11న ఒక్క రోజులో అత్యధికంగా 68.45 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు. ప్రజారవాణా వ్యవస్థపై ప్రజల ఆదరాభిమానాలు ఎంతలా ఉన్నాయో చెప్పడానికి ఈ రాఖీ పండుగ రికార్డులే నిదర్శనమన్నారు. టీజీఎస్ఆర్టీసీకి సహకరిస్తూ.. ప్రజా రవాణా వ్యవస్తను ఆదరిస్తోన్న, ప్రోత్సహిస్తోన్న ప్రయాణికులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# హరిత రామగుండంగా తీర్చిదిద్దుతున్నాం!!

**● కాలుష్యాన్ని అరికట్టడానికి పచ్చదనం పెంపొందిస్తున్నాం ● సుందరీకరణలో భాగంగా రోడ్ల మధ్యలో మొక్కలు ● అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ప్రజా పాలన ● రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్**






**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 13 (వార్తాప్రభ ప్రతినిధి)**పారిశ్రామిక ప్రాంతాన్ని హరిత రామగుండంగా తీర్చిదిద్దుతున్నాం అని స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు బుధవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు ఉచితంగా మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..... ఎన్నో రకాల పరిశ్రమలు కలిగిన ఈ ప్రాంతంలో కాలుష్యాన్ని అరికట్టడానికి పచ్చదనం పెంపొందిస్తున్నాం అని తెలిపారు. సుందరీకరణలో భాగంగా రోడ్ల మధ్యలో మొక్కలు నాటుతున్నామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ప్రజా పాలన సాగిస్తున్నామని అన్నారు. రామగుండం ప్రజానీకం సైతం బాధ్యతగా ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి దాని సంరక్షణ చూసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అరుణశ్రీ, డిప్యూటీ కమిషనర్, ఇతర అధికారులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ముక్కెర కరుణాకర్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్న... నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి,



**కీసర, నాగారం ఆగస్టు 13:(వార్తా ప్రభ)**నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ముక్కెర కరుణాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగారం మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, బోరెవెల్ శ్రీనివాస్ రెడ్డి, రెడ్డినాయక్, బద్రీనాయక్, అభిలాష్ రెడ్డి, చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, జనార్దన్ రెడ్డి, సాయిలు, వెంకటేష్, మాజీ ఎంపీటీసీ మంచాల ప్రవీణ్, సత్యనారాయణ కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## ముత్యాలమ్మ గుడి నిర్మాణానికితిరుపతిరెడ్డి హామీ

**గత కొద్ది రోజుల క్రితం కాలనీవాసుల కోరిక మేరకు ఎల్లమ్మ గుడికి విరాళం**
**ప్రస్తుతం చర్లపాలెంలో ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణం**
**అనుమండ్ల మాధవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహకారం**



**తొర్రూరు, ఆగస్టు 13 (వార్తా ప్రభ)** చర్లపాలెం గ్రామంలోని ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణానికి అనుమండ్ల మాధవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చింది. గత కొన్నేళ్లుగా శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని కొత్తగా నిర్మించేందుకు అవసరమైన మొత్తాన్ని ట్రస్ట్ భరిస్తుందని తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమండ్ల తిరుపతిరెడ్డి తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామాన్ని సందర్శించిన ఆయన, ముత్యాలమ్మ గుడి నిర్మాణం త్వరలో ప్రారంబించి గ్రామస్తుల ఆశయాన్ని నెరవేర్చడమే మా లక్ష్యం అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు, గ్రామ ప్రజల ఐక్యమత్యంతో ఈ పనులు వేగంగా పూర్తి చేసి వచ్చే ఏడాది బోనాల పండుగకు ముందే గుడి నిర్మాణం పూర్తి చేసి, కొత్త గుడికి భక్తులు దర్శనానికి సిద్ధం కావాలని మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి అన్నారు.ఈ సమాచారం తెలిసిన వెంటనే పెద్దలు, మహిళలు, యువతీ,యువకులు తిరుపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి బి వై చైర్మన్ ను పరామర్శించిన ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్ ఆగస్టు 13 (వార్తా ప్రభ)** ప్రమాదంలో గాయపడిన డిసిసిబి వైస్ ప్రెసిడెంట్ కుందూరు వెంకటేశ్వర్ రెడ్డినిహన్మకొండలోని తన నివాసంలో బుధవారం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, కొడకండ్ల మండల అధ్యక్షులు, తొర్రురు మండల, పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరు, పాల్గొన్నారు.

## పోయిన బంగారు గొలుసును వెతికి బాధితురాలికి అందజేసిన బాచుపల్లి పోలీసులు

**బాచుపల్లి ఆగస్టు 13 (వార్తాప్రభ)** : ప్రగతి నగర్‌కు చెందిన ఇందిరా ప్రియదర్శిని చుండూరు (40) అనే మహిళ, ఇటీవల తన 12 గ్రాముల బంగారు గొలుసును బాజరంగ్ జువెలర్స్ షాపు బయట పోగొట్టుకున్నారు. ఆమె ఫిర్యాదు మేరకు, బచుపల్లి పోలీస్ స్టేషన్ డీఐ ఎన్. సురేష్, ఆయన క్రైమ్ బృందం తక్షణమే రంగంలోకి దిగారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆ కెమెరాల ఫుటేజ్



ఆధారంగా పోయిన బంగారు గొలుసు ఆచూకీని గుర్తించారు. అనంతరం, పోలీసులు ఆ గొలుసును సేకరించి, ఫిర్యాదుదారురాలు అయిన ఇందిరా ప్రియదర్శిని చుండూరు కి అందజేశారు. ఈ సందర్భంగా పోలీసులు చూపిన వేగవంతమైన స్పందన, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సమస్యను పరిష్కరించిన తీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. డీఐ సురేష్ మరియు ఆయన బృందం సమర్థవంతమైన పనితీరును ప్రదర్శించి, ప్రజల భద్రత పట్ల తమ అంకితభావాన్ని చాటుకున్నారు.

# ఎడిటోరియల్

## రాహుల్ విషయం తేల్చేసిన జగన్ ?

రాజకీయాలు అంటే నిరంతరం మారుతాయి. ఎన్నో వ్యూహాలు ఉంటాయి. ఇక్కడ శాశ్వత మిత్రులు శత్రువులు అన్న వారు ఎవరూ ఉండరు. వారు వీరు అవుతారు. ఒకనాటి బద్ధ శత్రువులు పక్కనే కూర్చుని ముచ్చటించుకుంటారు. అలాగే ఒకే కంచం ఒకే మంచం అనుకున్న వారు ఆగర్భ శత్రువులు అవుతారు. ఇదంతా రాజకీయం చేసే తమాషాగానే చూడాల్సి ఉంటుంది. అయితే రాజకీయాల్లో ఇవన్నీ కూడా వ్యూహాలుగానే చెబుతారు. ఎక్కడో ఏదో స్టేజిలో ఒకరి అవసరం మరొకరికి ఉంటుంది. అయితే సూటిగా రాజకీయం చేయడం అన్నది సాధ్యపడుతుందా అంటే చాలా తక్కువ అని చెప్పాలి. ఇంకా చెప్పాలి అంటే అరుదు అని చెప్పాలి. ఇక దేశ రాజకీయాల్లో కుడి ఎడమల భావజాలం కలిగి ఉన్నారు అన్నది బీజేపీ వామపక్షాల విషయంలో అంతా చెబుతారు. అయితే ఈ పార్టీలు కూడా కొన్ని కీలక సందర్భాలలో భుజం భుజం కలిపాయని రాజకీయ చరిత్ర నిరూపిస్తోంది. 1977లో జనతా ప్రభుత్వంలో అలాగే 1989లో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో ఒకరి పక్కన ఒకరు కూర్చోకున్నా కలసి పనిచేశారు. ఎందుకు అంటే ఆనాటి పరిస్థితుల కారణంగా అని చెప్పాల్సి ఉంది. అలాగే కాంగ్రెస్ తో రాష్ట్రాలలఒ విభేదించి జాతీయ స్థాయిలో కలవడం కూడా కామ్రేడ్స్ వ్యూహాల పదునేంటో చెబుతుంది. ఇక తెలుగు నాట చూస్తే కలలో సైతం ఎవరూ అనుకోని విధంగా తెలుగుదేశం కాంగ్రెస్ పొత్తు 2018 తెలంగాణా రాష్ట్ర ఎన్నికల్లో కుదిరింది. ఏ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా టీడీపీ స్థాపించారో అదే కాంగ్రెస్ తో కలసి టీడీపీ ఆనాటి రాజకీయాలు పరిస్థితులను బట్టి తన వ్యూహాలను మార్చుకుని అడుగులు వేసింది. వాటి ఫలితాల సంగతి పక్కన పెడితే 2024లో బీజేపీ తిరిగి టీడీపీకి చేరదీయడానికి ఈ పొత్తు చాలా దోహదపడింది అన్న విశ్లేషణలు ఉన్నాయి. బాబును తాము కాదంటే కాంగ్రెస్ వైపు వెళ్తారు అన్న భయం కమలం పెద్దలకు నాడూ నేడూ ఉంది. అదే అసలైన రాజకీయ వ్యూహం. ఇక వైసీపీ అధినేత జగన్ తీరు చూస్తే ఆయన ఆ గట్టునే ఉండిపోతున్నారు అని అంటున్నారు. జగన్ 2011లో కాంగ్రెస్ తో విభేదించి బయటకు వచ్చారు. అయితే అప్పటి రాజకీయాలు వేరు 2025 నాటి రాజకీయ పరిస్థితులు వేరు అని అంతా గుర్తు చేస్తున్నారు. ఇపుడు జాతీయ స్థాయిలో కూటముల రాజకీయం సాగుతోంది. రాష్ట్రాల ఎన్నికల మీద జాతీయ ప్రభావం బలంగా పడుతోంది. ఏపీలో టీడీపీ గెలుపు వెనక మోడీ ఇమేజ్ కేంద్రంలో బలమైన ప్రభుత్వం అండ అన్నవి 2024లో ప్రభావితం చేశాయన్నది కూడా ఒక విశ్లేషణ

## ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసుల వినూత్న ఆలోచన



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 13 (వార్తా ప్రభ ప్రతినిధి):** భారీ వర్షానికి ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామ వద్ద నేషనల్ హైవే పై భారీగా వర్షపు నీరు చేరింది. వాహనాల రవాణా ఇబ్బందిగా మారింది. వర్షం నీరుకు అనగా ప్రమాదంలో జరిగే అవకాశం ఉండటంతో ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసులు వినూత్న ఆలోచన చేశారు. ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మణ్ ఆధ్వర్యంలో నేషనల్ హైవేపై వెళ్తున్న వాహనదారులు జాగ్రత్తగా నడపాలని మరియు వేగంగా వెళ్లవద్దని అర్థమయ్యే విధంగా ప్లకార్డ్ తో అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సిబ్బంది వాటిని ప్రదర్శిస్తూ వాహనదారులకు సూచనలు చేశారు

## నదీ తీర ప్రాంతాలను పరిశీలించిన తాసిల్దార్ కృష్ణా నదికి వరద పెరిగే అవకాశం



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 13 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణ నది ప్రవాహం పెరిగే అవకాశం ఉందని, తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు. బుధవారం రెవెన్యూ అధికారులతో కలిసి కృష్ణా నది పరీవాహక ప్రాంతాలను పరిశీలించారు. మత్స్యకారులను చేపల వేటకు వెళ్లొద్దని సూచించారు. అదేవిధంగా లాంచి ప్రయాణం నిలిపివేయాలని ఆదేశించారు. కృష్ణానది సమీపంలోని ఇళ్లల్లో ప్రజలు, లంక ప్రాంత ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు అందించాలని ఆదేశించారు. పశ్చిమ ఇబ్రహీంపట్నం ట్రాక్ టర్మినల్ వద్ద పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని వరద ఉధృతిని బట్టి లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తామని అన్నారు. తహసీల్దార్ వెంట రెవెన్యూ ఇన్ స్పెక్టర్ మనోజ్, వీఆర్వోలు పాల్గొన్నారు.

## తల్లి విన్నపాలు



ఆశయాన్ని పెట్టుకొని
అనురాగం కట్టుకొని
అవనిలోన సాగాలి
కడగండ్లను తట్టుకొని
పెద్ద మనసు చేసుకొని
క్షమాగుణం పెంచుకొని
తప్పులను మన్నించాలి
శత్రుత్వం తరమాలి
దానవత్వం మానుకొని
వ్యక్తిత్వం మలచుకొని
నవలోకం తేవాలి
విశ్వశాంతి కోరాలి
బాధ్యతలు మోసుకొని
పెద్దరికం నిలుపుకొని
హుందాతనం చాటాలి
విజేతగా నిలవాలి

**గద్వాల సోమన్న,**
9966414580

## ఇంజనీరింగ్ కోర్సు నుంచే విద్యార్థుల కెరీర్ ప్రారంభం

**● లక్ష్యాన్ని ఎంపిక చేసుకుని, దానిని సాధించేందుకు కృషి చేయాలి ● విద్యార్థులు లైబ్రరీకి వెళ్లి చదవడం అలవరుచుకోవాలి ● డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వెలగా జోషి ● వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఓరియెంటేషన్**







**విజయవాడ పశ్చిమ ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రతి విద్యార్థి ప్రొఫెషనల్ కోర్సులలో చేరినప్పుడే ఒక లక్ష్యాన్ని ఎంపిక చేసుకోవాలని, దాన్ని సాధించేందుకు విధిగా లైబ్రరీకి వెళ్లి కష్టపడి చదవాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వెలగా జోషి చెప్పారు. విద్యార్థుల కెరీర్ ఇంజనీరింగ్ విద్య నుంచే ప్రారంభమవుతుందని తెలిపారు. ఇంజనీరింగ్ తోపాటు దూరవిద్య విధానంలో డిగ్రీ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. విజయవాడ రూరల్ మండలం నున్నలోని వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఇంజనీరింగ్ విద్యార్థుల ఓరియెంటేషిన్ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వెలగా జోషి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విధిగా పత్రికలు చదవాలని చెప్పారు. అంతర్జాతీయ వ్యవహారాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తే, గ్రూప్ సర్వీసులు, సివిల్ సర్వీసెస్ పరీక్షలలో రాణిస్తారని తెలిపారు. ఉన్నత స్థానానికి చేరుకోవాలంటే కష్టపడి చదవాలని సూచించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీని డిజిటల్ యూనివర్సిటీగా చేయాలని ప్రభుత్వానికి చూచించగా ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. విద్యార్థుల ఆలోచనా విధానం తదుపరి జనరేషన్ కి ఒక కొత్తదనంగా, ఆదర్శంగా ఉండాలన్నారు. అభివృద్ధికి పేదరికం అడ్డుకాదన్నారు. వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ ఎన్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, తమ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం నుంచే మంచి కంపెనీలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల సర్వోతోముకాభివృద్ధి తమ లక్ష్యమన్నారు. వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ పీఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ, జీవితంలో మంచి మార్పు తెచ్చేది ప్రొఫెషనల్ కోర్సు ఇంజనీరింగ్. ఇంటర్ లో ఫస్ట్ క్లాస్ మాదిరిగానే ప్రొఫెషనల్ కోర్సులలో డిస్టింక్షన్ ఉంటుందని, రెగ్యులర్ గా తరగతులకు హాజరైతే దీనిని సాధించడం సులభమని చెప్పారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల వ్యవహారశైలిపై దృష్టి సారించాలని సూచించారు. ఇంజనీరింగ్ పూర్తయ్యేలోగానే ప్రముఖ కంపెనీస్ లో జాబ్ సాధించేందుకు మొదటి సంవత్సరం నుంచే సాంకేతిక, కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరుస్తామని తెలిపారు. ఇవి ఉంటే నూరు శాతం సక్సెస్ సాధించే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ డీన్ కే నరేంద్ర కుమార్ రెడ్డి, డిప్లొమా ప్రిన్సిపాల్ ఎన్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో బసవతారకం హాస్పిటల్ నిర్మాణం శుభపరిణామం

**విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్**
**బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కేశినేని**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేశినేని ఫౌండేషన్ ద్వారా నిర్వహించిన ఫ్రీ మెడికల్ క్యాంపు ల్లో బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ సహకారంతో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎంతోమందికి క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించటం జరిగింది. హైదరాబాద్ లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ రాజధాని అమరావతి ప్రాంతంలో అత్యాధునిక క్యాన్సర్ కేర్ క్యాంపస్ ను ఏర్పాటు చేయటం శుభపరిణామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. తుళ్లూరు లో బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ భూమి పూజ కార్యక్రమం బుధవారం జరిగింది. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణ పనులకు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ లతో కలిసి పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్ భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ ను ఏపీలో నిర్మిస్తున్నందుకు ట్రస్ట్ చైర్మన్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కి ఎంపీ కేశినేని శివనాథ్ కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి రాజధాని ప్రాంతంలో ఈ క్యాన్సర్ హాస్పటల్ అందుబాటులోకి రావటం వల్ల క్యాన్సర్ తో బాధపడే వారికి ఎంతో ఉపయోగంగా వుంటుందని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

## కృష్ణనదికి భారీ వరద నీరు చేరటంపై జిల్లా అధికారులను అప్రమత్తం చేసిన ఎంపీ కేశినేని శివనాథ్

**● కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ లక్ష్మీశా తో మాట్లాడిన ఎంపీ కేశినేని శివనాథ్ ● ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు ● అవసరమైతే సహాయక చర్యలు తక్షణం చేపట్టాలని ఆదేశాలు ● వాగులు పొంగే ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టాలని సూచన ● లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశం**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణానదికి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో ప్రకాశం బ్యారేజీకి క్రమంగా పెరుగుతున్న వరద ఉధృతి నేపథ్యంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ జిల్లా అధికారులను అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ లక్ష్మీశాను బుధవారం కలిసిన ఎంపీ కేశినేని శివనాథ్ కృష్ణనదికి నీటిమట్టం పెరుగుతున్న నేపథ్యంలో తీసుకుంటున్న జాగ్రత్తలు అడిగి తెలుసుకున్నారు. కృష్ణానదీ పరివాహక ప్రాంతాల్లో , లోతట్లు ప్రాంతాల్లో నివసించే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, మందులు వంటి తగిన సదుపాయాలు కల్పించాలన్నారు. వాగులు పొంగే ప్రాంతాల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు పెట్టాలని సూచించారు. జిల్లాలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అలెర్ట్ గా వుండి అవసరమైన సహాయక చర్యలు తక్షణం చేపట్టాలని ఆదేశించాలని కలెక్టర్ లక్ష్మీశాను ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. ఎప్పటికప్పుడు వరద ఉధృతి సమాచారం తనకి తెలియజేయాలన్నారు. నదీ పరివాహక ప్రాంతాల వైపు ప్రజలు ఎవరు వెళ్లకుండా నిరంతరం గస్తీ ఉండేలా ప్రత్యేకంగా సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలన్నారు. అలాగే నదిలో చేపల వేటకు వెళ్లకుండా మృత్యకార గ్రామాల్లో అవగాహన కల్పించటంతో పాటు. వెలగలేరు రెగ్యులేటర్ వద్ద పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేలా ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ శివనాథ్ సూచించారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ఇబ్రహీంపట్నం,ఆగస్టు13(వార్తా ప్రభ ప్రతినిధి):** మున్సిపల్ కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటియు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ జ్యోతి బస్ డిమాండ్ చేశారు. కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ 2వ మహాసభ మచ్చర్ పాయింట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో మున్సిపల్ కార్మికుల్ని పర్మినెంట్ చేస్తామని సమ్మె హామీలు అమలు చేస్తామని , రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేస్తామని , తల్లికి వందనం సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారని , నేడు రేషన్ కార్డులో కార్మికుల పిల్లల్ని యాడ్ చేయాలంటే ఎంప్లాయ్ అని ఉండటంతో తీవ్ర సమస్యలు మున్సిపల్ కార్మికుల పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఇంజనీరింగ్ కార్మికులు 10 రోజుల సమ్మె నేపథ్యంలో పెంచిన జీతాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం చోరవ చూపాలని అన్నారు. నూతన కమిటీ ప్రకటించారు. కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు గా యం మహేష ప్రెసిడెంట్ గా జి.సురేష్ , జనరల్ సెక్రటరీ గా టి. కృష్ణా, కోశాధికారిగా బి.నవీన్, వైస్ ప్రెసిడెంట్స్ బి. అప్పారావు, కరెంటు శ్రీను , దేవుళ్ళు,వి నాగేశ్వరరావు, రత్నారావు,రామలక్ష్మమ్మ ఎన్నికయ్యారు.



## యూరియాను బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తే కఠిన చర్యలు... ఏ డి ఏ రమాదేవి..



**కృత్తివెన్ను ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతి నిధి)** బంటుమిల్లి - కృతివెన్ను మండలల్లో యూరియాని బ్లాక్ మార్కెటింగ్ చేసే వ్యాపారులు లేదా దళారులు మీద కఠిన చర్యలు తీసుకుంటామని బంటుమిల్లి వ్యవసాయ సహాయ సంచాలకురాలు ఎన్.రమాదేవి తెలియజేశారు. జాయింట్ కలెక్టర్ కృష్ణాజిల్లా వారి ఉత్తర్వులు ప్రకారం యూరియా ను ఎం ఆర్ పి ధర కంటే ఎక్కడైనా ఎక్కువగా అమ్మితే వారి నుంచి ఆ సరుకును జప్తు చేసి ఎం ఆర్ పి పైనే రైతులకు అందించడం జరుగుతుంది అన్నారు. చట్టరీత్యా ఉన్న నిబంధనలను వ్యాపారులు గాని దళారీలు గాని అతిక్రమిస్తే అట్టి వారిపై కఠిన క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యాపారస్తులు అయితే లైసెన్సులు రద్దు చేస్తామని, దళారులపై పోలీస్ కేసులు నమోదు చేయిస్తామన్నారు. కావున యూరియాని రైతులకు సక్రమంగా అందించాలని ఎటువంటి సందేహాలు మరియు ఫిర్యాదులు ఉన్నా సరే మా దృష్టికి తీసుకురావాలని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ బంటుమిల్లి వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం - నషా ముక్త్ భారత్ అభియాన్ (ఎన్ ఎమ్ బి ఏ) - కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద నషా ముక్త్ భారత్ అభియాన్ (ఎన్ ఎమ్ బి ఏ) సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మి షా ఆదేశాల మేరకు డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి విఎంసి సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ ప్రభావతి మాట్లాడుతూ, యువత భవిష్యత్‌ను కాపాడాలంటే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ వ్యతిరేకంగా పోరాడాలని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా అవగాహన పెరగాలని తెలిపారు. డ్రగ్స్ ప్రభావం నుంచి సమాజాన్ని రక్షించేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని, ఇటువంటి కార్యక్రమాలు స్థిరంగా నిర్వహించడం ద్వారా సమాజంలో చైతన్యం పెరిగి, డ్రగ్స్ వాడకంపై నియంత్రణ సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విఎంసి వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు అప్రమత్తమైన పశ్చిమ తహశీల్దార్ ఇంతియాజ్ పాషా

**ముంపు ప్రాంతాల్లో అల్పాహారం పంపిణీ**





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ లో మంగళవారం రాత్రి నుండి కురుస్తున్న వర్షం వల్ల విజయవాడ నగరంలో పలు ప్రాంతాల్లో వర్షం నీరు తిష్ఠ వేసింది. దాంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని భవానీపురం 42 వ డివిజన్ కుండల బజార్ లో ప్రాంతం లో గ్రౌండ్ ఫ్లోర్ వరకు నీరు రావటం కొన్ని పనిముట్లు, వంట సంమాగ్రి వాన నీటిపై తేలియాడడంతో సమాచారం అందుకున్న పశ్చిమ తహశీల్దార్ ఇంతియాజ్ పాషా తమ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఆయనే స్వయంగా లోతట్టు ప్రాంతాల్లో పర్యటించారు. ముంపు బాధితులకు తామున్నామనే భరోసా ఇవ్వడమే కాకుండా ముంపు ప్రాంతాల్లో ప్రజలకు స్వయంగా అల్పాహారం పంపిణీ చేశారు. ప్రజలు జాగ్రతగా ఉండాలని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పునరావాస ప్రాంతాల్లో ఆశ్రయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ తహశీల్దార్ ఎస్ కే ఇంతియాజ్ పాషా విఆర్వోలు, ఆర్ ఐ లు,తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ ధ్రువతార కామ్రేడ్ ఫెడల్ క్యాస్ట్రో... జి.కోటేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విప్లవ ధృవతార, సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమ నేత,క్యూబా మాజీ అధ్యక్షులు ఫెడెల్ క్యాస్ట్రో శత జయంతోత్సవ సందర్భంగా సిపిఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు. ముందుగా క్యాస్ట్రో చిత్రపటానికి సీనియర్ పార్టీ నాయకులు కామ్రేడ్ వై.చెంచయ్య పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యదర్శి దోనేపూడి శంకర్,కృష్ణా జిల్లా పార్టీ కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు,నగర పార్టీ సహాయ కార్యదర్శిలు లంక దుర్గారావు,నక్క వీరభద్రరావు, నాయకులు బుట్టిరాయప్ప, పంచదార్ల దుర్గాంబ, తాడి పైడయ్య,కొట్టు రమణారావు, తూనం వీరయ్య,దోనెపూడి సూరిబాబు,ఎస్కె నజీర్, లంకాగోవిందరాజు,యడ్ల కృష్ణ కిషోర్,తదితరులు పాల్గొన్నారు.

## హంసలదీవి బీచ్ గేట్లు మూసివేత



**కోడూరు, ఆగస్టు 13 (వార్తా ప్రభ) :**అల్పపీడనం కారణంగా సముద్రపు అలలు ఎగిసిపడటంతో వాతావరణ శాఖ వారి సూచనలను అనుసరించి హంసలదివి గేట్లు మూసి వేస్తున్నట్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగమణి తెలిపారు. బుధవారం నుంచి 3 రోజులపాటు పాలకాయ తిప్ప వద్ద అటవీ శాఖ వారి ఆవరణలో ఉన్న హంసలదీవి బీచ్ గేటును మూసి వేసి వేస్తున్నామన్నారు. పర్యాటకులు గమనించి బీచ్ వద్దకు రావద్దని విజ్ఞప్తి చేశారు.

# ఇది కథ కాని కథ... నిజం కథ.



**మచిలీపట్నం ఆగష్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వర్గంలో పెళ్లిళ్లు నిర్ణయించబడతాయి అని పెద్దలు అంటారు. ప్రస్తుత పెళ్లిళ్లు ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్ ఇలా సోషల్ మీడియాలో నిర్ణయించబడుతున్నాయి. ఓ వ్యక్తి సోషల్ మీడియా ఇన్స్టాగ్రామ్ లో ఒక యువకుడి ఫోటో ను చూసి ఫిదా అయిపోయాడు. ఆ ఫోటోలో కనిపించిన యువకుడిది మంచి శరీర సౌష్టవం, అందం, చదువు, కుటుంబ నేపథ్యం కలిగిన ఉంది.అతని వివరాలు ఇంస్టాగ్రామ్ లో పొందుపరిచారు. ఇంస్టాగ్రామ్ ఫోటోలో కనిపించిన అతన్నే తన అల్లుడుగా చేసుకోవాలని ఆ వ్యక్తి నిర్ణయించుకున్నాడు. ఆ యువకుడిని చూసిన సదరు వ్యక్తి కి ఒక కుమార్తె ఉంది. కొన్ని రోజుల నుంచి తన కుమార్తెకు పెళ్లి సంబంధం కోసం బంధువులకి, పెళ్లిళ్ల పేరయ్యకి, మ్యాట్రిమోనీ లో వరుడును వెతుకుతున్నాడు , తనకు ఇంస్టాగ్రామ్ లో కనిపించిన యువకుడిని, తన కూతురికిచ్చి వివాహం చేయాలని నిర్ణయించుకున్నాడు. ఆలోచన వచ్చిన మరుక్షణంలోనే వధువు తండ్రి, యువకుడను చూసిన ఇంస్టాగ్రామ్ లోని ఫోన్ నెంబర్ కు ఫోన్ చేశాడు. ఫోన్ రింగ్ అవుతోంది గాని మొదటిసారి ఎవరు లిఫ్ట్ చేయలేదు. పదేపదే ఫోన్ చేయగా హలో అంటూ అవతలి వారి గొంతు వినడంతో వధువు తండ్రికి ఆనందం కలిగింది. తాను ఫలానా ప్రాంతానికి చెందిన వ్యక్తిని, ఫలానా ఉద్యోగం చేస్తున్నాను అని తనకు ఒక కుమార్తె ఉంది అని కుమార్తె వివరాలు అవతలి వారికి చెప్పాడు. ఫోన్ లిఫ్ట్ చేసిన వరుడు తల్లి . ఆమె తన కుటుంబ వివరాలను అన్ని వధువు తండ్రికి చెప్పింది. ఒకరికొకరు జాతకాలు, వివరాలను పెద్దలు పరస్పరం వాట్సాప్ లో పంచుకున్నారు. జాతకాల ప్రకారం ఈడు ,జోడు కలిసిందని వధువు తండ్రికి వరుడు తల్లి చెప్పింది. అయితే వరుడు తల్లి, తన కుమారుడు ఉద్యోగ రీత్యా బిజీగా ఉంటాడని ఖాళీ దొరకదని, వధువు తండ్రితో చెప్పింది.దరిమిల మీ కుమారుడని నాకు పరిచయం చేయండి. ఒకసారి నేను మాట్లాడుతాను అని వధువు తండ్రి చెప్పగా ఆమె అందుకు అంగీకరించింది. ఈ సందర్భంగా వరుడు ,వధువు తండ్రితో మాట్లాడాడు. వధువు తండ్రికి, వరుడు వివాహం అనంతరం తాను అమెరికా లో స్థిరపడతామని చెప్పాడు. దీనితో వధువు తండ్రి చాలా ఆనందపడ్డాడు. తన కుమార్తె అమెరికా వెళ్లి స్థిరపడుతుందని, దానికోసం వివాహం జరిపించడానికి సిద్ధపడ్డాడు. ఖర్చుకు వెనకాడ లేదు. ఈ నేపథ్యంలో వరుడు తల్లి వధువు తండ్రి తో ప్రతిరోజు మాట్లాడుకుంటూ పరిచయమును పెంచుకుంది.వరుడు తల్లి తన కుమారుని ఇష్ట ఇష్టాలతో పాటు అభిరుచులను చెప్పగా అందుకు ప్రతిగా వధువు తండ్రి తన కుమార్తె అభిరుచులను, ఇష్టాలను కూడా వరుడు తల్లికి వివరించారు. ఈ మాటల సందర్భంలో వరుడు తల్లి ప్రస్తుతం తాను ఉద్యోగరీత్యా కుటుంబంతో చెన్నైలో ఉంటున్నానని తమది వెస్ట్ గోదావరి జిల్లా ఏలూరు ప్రాంతమని వధువు తండ్రి తో చెప్పింది. పరస్పరం తమ పిల్లలకు వివాహం చేయడానికి ఇష్టపడటంతో పాటు కట్న కానుకలు, లాంచనాలు కూడా ఫోనులో సంభాషించుకున్నారు. అయితే ఊహించని విధంగా వరుడు తల్లికి డబ్బు అవసరం కాగా వధువు తండ్రికి ఫోన్ చేసి వధువు, వరుడు కు ఢిల్లీలో కోటి రూపాయలు పెట్టి బంగారం నగలు, కొంటున్నామని వరుడు తరుపున 50 లక్షలు, వధువు తరపున 50 లక్షల తో మొత్తం కోటి రూపాయల బంగారం నగలు తయారీకి ఆర్డర్ ఇస్తున్నామని కావున మీరు మరోలా భావించక 50 లక్షలు పంపిస్తే నగలు తయారీకి బంగారం కొనుగోలు చేస్తామని చెప్పింది. అంతేకాక బంగారంతో పాటుగా నూతన వస్త్రాలను కొనుగోలు చేయాలని, వివాహానికి కళ్యాణ మండపాలు ముందుగానే బుక్ చేస్తున్నామని వరుడు తల్లి వధువు తండ్రికి చెప్పింది. అందుకు వధువు తండ్రి అంగీకరించి విడతల వారిగా 45 లక్షల రూపాయలు వరుడు తల్లి అకౌంట్లో జమ చేశారు. జమ చేసిన అనంతరం వరుడు తల్లికి వధువు తండ్రి ఫోన్ చేయగా ఆమె ఫోన్ చార్జింగ్ తక్కువ ఉంది అని తర్వాత ఫోన్ చేస్తానని చెప్పింది. ఇంతలో ఫోన్ చార్జింగ్ తక్కువగా ఉండటంతో స్విచ్ ఆఫ్ అయ్యింది. వధువు తండ్రి ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసే ఉంది. దీనితో తాను మోసపోయానని గ్రహించిన వధువు తండ్రి వెంటనే మచిలీపట్నం చిలకలపూడి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు దారుడు మచిలీపట్నం నగరం ఈడేపల్లి కు చెందిన వ్యక్తి కాగా అతను ప్రభుత్వ ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలో డెవలప్మెంట్ ఆఫీసర్ గా ఉద్యోగం చేస్తున్నారని తెలిసింది.బాధితుని ఫిర్యాదును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చిలకలపూడి పోలీసులు తక్షణమే రంగంలోకి దిగారు. వరుడు తల్లి, తనతో పాటు మరో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని, మచిలీపట్నం తీసుకువచ్చి విచారణ చేసినట్లు తెలుస్తోంది. విచారణలో పోలీసులకు నమ్మలేని నిజాలు బయటపడ్డాయి. ఇక్కడ కొసమెరుపు ఏమనగా ఇంస్టాగ్రామ్ లో తన కుమారుడిగా ఫోటో పెట్టిన ఆమెకు వాస్తవంగా కొడుకే లేదు. ఇద్దరు కుమార్తెలు వారు కూడా చిన్న పిల్లలే, వధువు తండ్రితో వరుడుగా మాట్లాడింది కూడా ఆమెనట. నిందితురాల గురించి సేకరించిన వివరాలు ప్రకారం బీటెక్ చదువుకున్న ఓ వివాహిత ఐటీ రంగంలో ఉద్యోగం చేస్తుంది. ఆమెకు ఇద్దరు చిన్న కుమార్తెలు. ఇటీవల తను ఉద్యోగం చేస్తున్న కంపెనీలో ప్రాజెక్ట్ అయిపోవడంతో ఉద్యోగం పోయింది. ఖాళీగా ఉంటున్న ఆమెకు తక్కువ సమయంలో డబ్బు సంపాదించాలని దుర్బుద్ధితో ఇంస్టాగ్రామ్ లో ఫేక్ ఐడి క్రియేట్ చేసి అందంగా ఉన్న ఓ యువకుడి ఫోటో పెట్టి పోస్ట్ చేసింది. అప్పటికే మచిలీపట్నం కు చెందిన ఓ వ్యక్తి తన కూతురుకు వివాహం చేయాలని సంబంధాలు చూస్తున్న తరుణంలో బీటెక్ ఉద్యోగి ఇంస్టాగ్రామ్ లో పోస్ట్ చేసిన ఫేక్ ఐడి వివరాలు కనిపించాయి. దీనితో ఆమె వలలో మచిలీపట్నం కు చెందిన వ్యక్తి చిక్కుకున్నాడు. బీటెక్ వివాహిత ఇంస్టాగ్రామ్ ఫోటోలో ఉన్న వ్యక్తి తప్పుడు వివరాలతో మచిలీపట్నం ఈడేపల్లికి చెందిన వ్యక్తిను నిట్టనిలువునా మోసం చేసింది. అక్షరాల 45 లక్షల మోసపోయి లబోదిబో మంటున్న బాధితుడు, కుటుంబ సభ్యులు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చిలకలపూడి పోలీసులు ఎట్టకేలకు వరుడు తల్లిగా పరిచయమైన బీటెక్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ మహిళను, ఈ కేస్ తో సంబంధం ఉన్న మరో ఇద్దరు పురుషులను మచిలీపట్నం తీసుకొచ్చి విచారణ చేపట్టారు. వాస్తవాలను రాబట్టిన పోలీసు అధికారులు రేపో ,మాపో అరెస్టు చూపించనున్నట్లు తెలుస్తోంది. తల్లిదండ్రులు తస్మాత్ జాగ్రత్త విదేశీ సంబంధమని, లక్షల్లో జీతం అని ముందు వెనుక ఎంక్వయిరీ చేయకుండా పెళ్లి సంబంధాలు ఖాయం చెయ్యాలని చూసేవారికి ఈ ఘటన ఒక మేలుకొలుపు.

## ఆకర్షిస్తున్న చేజర్ల ఎం.జె.ఎన్ షాపింగ్ మాల్

**చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్ పలసాని ప్రసాద్ కు ఘన సన్మానం**





**చేజర్ల ఆగస్టు 13 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన బస్టాండ్ సెంటర్లో నూతనంగా నిర్మించబడిన ఎం జే ఎన్ మాదాల జనార్ధన్ నాయుడు షాపింగ్ మాల్ను చిత్తూరు జిల్లా మున్సిపల్ కమిషనర్ పలసాని ప్రసాద్ విచ్చేయడం జరిగినది.ఇది ఆయన సొంత మండలం కావడం విశేషం.ఇటీవల నూతనంగా షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాలేకపోయినందువలన ఈరోజు రావడం జరిగినది.చేజర్ల మండలంలోని పెరుమాళ్ళ పాడు గ్రామానికి చెందిన వ్యక్తి చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్ గా విధులు నిర్వర్తించడం మాకు చాలా ఆనందమని షాపింగ్ మాల్ ఓనర్ మాదాల జనార్దన్ నాయుడు తెలిపారు.అలాగే చిత్తూరు నగరపాలక సంస్థ పలసాని ప్రసాద్ మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించబడిన ఎం జేఎన్ షాపింగ్ మాల్ ముందు ముందు ఆర్థికంగా మరింత బలోపేతంగా ఎదగాలన్నారు కస్టమర్లకు అందుబాటులో ఉండి ఆకర్షణీయమైన నాణ్యమైన వస్త్రాలతో ప్రజలను మరింత ఆకర్షించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం దేవతి రమేష మాదాల కమలేష్ వేమన మహేష్ అజ్మీర భాను తేజ తదితరులు పాల్గొన్నారు.

## అరేబియన్ మండి జాతర రెస్టారెంట్ ను ప్రారంభించిన బోండా ఉమ, గద్దె, చెన్నుపాటి, దారపనేని



**కనిగిరి ఆగస్టు 13 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడి గుడ్లపాడు గ్రామపంచాయతీ పోతవరం గ్రామస్తులు విజయవాడలోని సిద్ధార్థ నగర్ లో అరేబియన్ మండి జాతర రెస్టారెంట్ 3 ను విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే గద్దె మోహన్ రావు, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడలో అరేబియన్ మండి జాతర రెస్టారెంట్లలో వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ మూడో బ్రాంచ్ ను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీటీసీ చెనికల మాలకొండయ్య, అండ్ బ్రదర్స్ మానం మల్లికార్జున రావు అండ్ బ్రదర్స్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టిడిపి నాయకులు దేవరపు మాల్యాద్రి ,ఏఎన్ ఎన్ ఆర్ అధినేత నర్రా నారాయణ, వివిఎన్ఆర్ మైన్స్ అండ్ మినరల్స్ అధినేత వడ్లమూడి నాగేంద్రబాబు, నూతంగి నారాయణ అండ్ బ్రదర్స్, చెనికల మహేష్ బాబు అండ్ బ్రదర్స్ బొడ్డు సుధాకర్, రవి, చెనికల నాగేశ్వరరావు, రమణాచార్యులు, మాధవరావు, మానం మల్లికార్జునరావు, కిరణ్, రాజా, రత్తయ్య, రంజిత్ మరియు మానవాళి కుటుంబ సభ్యులు, చెనికల వారి కుటుంబ సభ్యులు, ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాషా ముక్తా భారత్ ఆధ్వర్యంలో మారకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ఫలితాలు.

**డ్రగ్స్ వీడాలి భవిష్యత్తుపై దృష్టి పెట్టాలి- ఎస్ఐ**



**మచిలీపట్నం ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నాషా ముక్తా భారత్ అభియాన్ ఏర్పడి ఐదు సంవత్సరాలు అయిన సందర్భంగా కృష్ణాజిల్లా మచిలీపట్నం లోని పద్మావతి మహిళ కళాశాలలో బుధవారం డ్రగ్స్ కు వ్యతిరేకంగా మాస్ ప్లెడ్జ్ కార్యక్రమం ను నిర్వహించారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రులతో శాఖ ,మేరా యువభారత్ ,మైభారత్, కృష్ణాజిల్లా ఎక్సైజ్ శాఖ, వయోవృద్ధుల సంక్షేమ శాఖసంయుక్త ఆధ్వర్యంలో నాషా ముక్తా భారత్ అభియాన్ ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నాశముక్త భారత్ మాస్ ప్లెడ్జ కార్యక్రమాన్ని పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల నందు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి జి గంగాధర రావు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లవైపు ముఖ్యంగా మత్తు పదార్థం వైపు మొగ్గు చూపుతున్నారని వారిని అటువైపు వెళ్లకుండా ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని అన్నారు. 1972 అనే నెంబర్ టోల్ ఫ్రీ నెంబర్ ను ముఖ్యంగా డ్రగ్స్, గంజాయి వంటి వాటిని వినియోగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తుందని, విద్యార్థులు ఎప్పటికప్పుడు మరకద్రవ్యాల వినియోగంతో కలిగే ప్రతికూల అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా చిలకలపూడి పోలీస్ స్టేషన్ ట్రైనింగ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు వేమన చందన మాట్లాడుతూ విద్యార్థులు మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. కళాశాల దశ నుండే చెడు అలవాట్లకు, దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ పెట్టాలన్నారు. మారకద్రవ్యాలను ఉపయోగించడం వలన యువతలో ప్రతికూల పరిస్థితులు ఏర్పడి శారీర,మానసిక రుగ్మతలు కలుగుతాయి అన్నారు. సిగరెట్స్ ,మందు వంటి వాటిని తీసుకుంటూ మెల్లమెల్లగా డ్రగ్స్ వైపు యువత దృష్టి పడుతుందన్నారు. మత్తు పదార్థాల్ని దూరం పెట్టాలన్నారు. వీటన్నిటికి దూరంగా ఉండాలని సూచించారు. దూరాలవాటులు లేకుండా పని ,చదువుపై యువత దృష్టి పెట్టాలని ఆమె కోరారు. అనంతరం అధికారులు అందరూ కలిసి పోస్టర్లు రిలీజ్ చేశారు.ఈ కార్యక్రమంలో పద్మావతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి అన్నపూర్ణ, ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరింటెంట్ అధికారి భార్గవ్, ఎన్జీవో నేత ఆకూరి శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## ఇగ్నో ఆధ్వర్యంలో జాతీయ జెండాల పంపిణి










**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 13:- (వార్తా ప్రభ ప్రతినిధి)**ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రాంతీయ కేంద్రం విజయవాడ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్య క్రమంలో భాగంగా ఎస్.కె.పి.వి.వి. హిందూ హైస్కూల్ విద్యార్థులకు మరియు పరిసర ప్రాంత గృహ నివాసులకు ఉచితంగా ఇంటింటికీ జాతీయ జెండాలను ఇగ్నో ప్రాంతీయ కేంద్రం రీజినల్ డైరెక్టర్ డాక్టర్ కె. సుమలత బుదవారం పంపిణి చేశారు. అలాగే హిందూ హై స్కూల్ ఎన్ సిసి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలిసి ఇగ్నో ప్రాంతీయ కేంద్రం సిబ్బంది హర్ ఘర్ తిరంగా ర్యాలిని కొత్తపేట లోని హిందూ హై స్కూల్ పరిసర ప్రాంత వీదులలో జాతీయ జెండా ప్రాముఖ్యతను తెలియచేస్తూ అవగాహన ర్యాలిని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె. సుమలత మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్య క్రమం ద్వారా దేశ సమైక్యతను పెంపొందించేందుకు విద్యార్థులు కృషి చేయాలని అలాగే జాతీయ జెండాను ప్రముక్యతను ఇంటిలోని కుటుంబ సభ్యులతో పాటు చుట్టుపక్కల ఉన్న ఇతరులకు కూడా తెలియచేయాలని కోరారు. హర్ ఘర్ తిరంగా కార్య క్రమం దేశవ్యాపతంగా నిర్వహించుకుంటున్న ' సందర్భంలో ఇగ్నో విద్యార్థులకు ఉపాధ్యాయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో సిబ్బంది డాక్టర్ ప్రసాద్ బాబు, డాక్టర్ శరత్ చంద్ర, బాల చందర్ మరియు ఇగ్నో సిబ్బంది తో పాటు హిందూ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కంచెర్ల శ్రీనివాస రావు, ఎన్ సిసి అధికారి బ్రహ్మేశ్వర రావు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 13(వార్తా ప్రభ ప్రతినిధి):** రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ఇబ్రహీంపట్నం, కొండపల్లి లో పలుకు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.ఇబ్రహీంపట్నం లోని గాజులు పేటలో ఇళ్లల్లోకి నీరు చేరింది. సమాచారం అందుకున్న కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టి బాబు బుధవారం వాటిని పరిశీలించారు. వెంటనే మున్సిపాలిటీ సిబ్బందితో స్వయంగా దగ్గరుండి నీటిని తోడించి పారిశుధ్యం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాలరావు, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు మహబూబ్ సుభాని పాల్గొన్నారు.

## గుంటూరు కిమ్స్ ఆసుపత్రిలో అవయవ దానం అవగాహన సదస్సు



**గుంటూరు టౌన్ ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా గుంటూరు లోని కిమ్స్ శిఖర హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో అవయవదానం పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా కిమ్స్ శిఖర హాస్పిటల్ గుంటూరు వారు ప్రపంచ అవయవ దాన దినోత్సవం 2025ను 'ఆన్సరింగ్ ది కాల్' అనే థీమ్తో నిర్వహించారు, కిమ్స్ శిఖర హాస్పిటల్ వైద్య బృందం అవయవ దానం యొక్క ప్రాముఖ్యత మరియు సమాజంపై దాని ప్రభావం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు, అవయవ దానం ప్రాణదానంతో సమానమని, అవయ దానం చేయడం అనేది మరణించినా తిరిగి జీవించడం అని, అవయవ దానం ద్వారా మరొకరికి జీవితాన్ని ఇవ్వడం, మనకు పునఃజన్మ అని, ఒక వ్యక్తి అవయవ దానం వల్ల సుమారు ఎనిమిది మంది ప్రాణాలను కాపాడ గలడు, అవయవాలను కేవలం దానం ద్వారా మాత్రమే సమకూర్చు కో గలమే కానీ ఎన్ని కోట్లు ఖర్చు చేసినా అవయవాలను సృష్టించ లేమని, అవయవ దానానికి మించిన గొప్ప దానం మరొకటి లేదని, అవయవ దానానికి అప్పుడే పుట్టిన శిశువు నుండి 90 ఎళ్ళ వయస్సు వారు కూడా అవయవ దానం చేయవచ్చని, కావున సమాజంలో అవయవ దానం పై ఉన్న అపోహలను తొలగిస్తూ.. ప్రతీ ఒక్కరూ ఈ అవయవ దానం పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని, కిమ్స్ శిఖర హాస్పిటల్ నందు అవయవ మార్పిడి శస్త్రచికిత్స లు అందుబాటులో ఉన్నాయని, అవయవదానం చేయదలచిన వారు జీవన్ ధాన్ పోర్టల్లో తమ పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని కిమ్స్ శిఖర హాస్పిటల్ వైద్యుల బృందం తెలియజేశారు, అదేవిధంగా ప్రభుత్వం జీవన్దాన్ పోర్టల్ ద్వారా అవయవ కేటాయింపులు, నిరీక్షణ జాబితాలను నిర్వహించడం, మరియు ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా అవయవ మార్పిడిని సులభతరం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని, రాష్ట్ర అవయవ దానం మరియు మార్పిడి కార్యక్రమంలో పాల్గొనడానికి గ్రహీతలు మరియు దాతలు ఇద్దరికీ పోర్టల్లో పేరు నమోదు చేసుకోవడం అవసరం అని, ఈ అవయవ మార్పిడి శస్త్రచికిత్సల కార్యక్రమం లో కిమ్స్ శిఖర హాస్పిటల్ కూడా ఒక భాగమని చెప్పడానికి మేము గర్విస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో డాక్టర్: సూర ప్రదీప్ కుమార్ రెడ్డి, డాక్టర్ చిట్టెం లక్మణ్ రావు,డాక్టర్ విష్ణు ప్రసాద్, డాక్టర్ ప్రతాప్ మౌళి, డాక్టర్ శరత్ చంద్ర గార్లు పాల్గొని ప్రసంగించారు,

## మన్నెం భాస్కరరావుకు పితృవియోగం.



**మచిలీపట్నం ఆగష్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విశ్రాంతి ఉపాధ్యాయులు మన్నెం గుడేరా (80) తుది శ్వాస విడిచారు. ఇటీవల అనారోగ్యంతో విజయవాడ ఒక ప్రముఖ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యాదానం చేయడంతో పాటు ఫీజులు చెల్లించలేని పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించేవారు. ఉపాధ్యాయుడిగా రిటైర్డ్ అయిన అనంతరం ఆయన అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండేవారు. ఆయన కుమారుడు మన్యం భాస్కరరావు గత సంవత్సరం వరకు కృష్ణాజిల్లా మచిలీపట్నం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేశారు. ఆయన సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్ సూర్య ఘర్ పథకం ను అప్పగించి ప్రతి ఇంటికి సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించారు. మన్నెం గుడేరా పార్థివ దేహాన్ని పలువురు సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన అంత్యక్రియలు రేపు మధ్యాహ్నం స్వగృహం సుకర్లాబాద్ నందు నిర్వహిస్తున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు.

## ప్రైవేటీకరణను ఆపకపోతే ప్లాంట్ షట్ డౌన్

**- ఎన్టీటీపీఎస్ ఉద్యోగ జేఏసీ హెచ్చరిక**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 13 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఎన్టీటీపీఎస్ బోర్డు హాస్పిటల్ ప్రైవేటీకరణను ఆపకపోతే ప్లాంట్ ను షట్ డౌన్ చేస్తామని జేఏసీ నేతలు హెచ్చరించారు. ఎన్టీటీపీఎస్ బోర్డు హాస్పిటల్ ను ప్రైవేటీకరణ చేస్తూ భవ్య హెల్త్ సర్వీసెస్ కు ఎల్ ఓసీ ఇచ్చారు. బుధవారం భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రతినిధులు హాస్పిటల్ ను స్వాధీనం చేసుకునేందుకు రాగా ఎన్టీటీపీఎస్ లోని అన్ని ట్రేడ్ యూనియన్లు, అసోసియేషన్ల నాయకులు అడ్డుకున్నారు. హాస్పిటల్ ప్రైవేటీకరణను అన్ని కార్మిక సంఘాలు, అసోసియేషన్ల నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. హాస్పిటల్ వద్ద ఉద్యోగులు, నాయకులు నిరసనకు దిగారు. కనీసం యూనియన్ నాయకులు, ఉద్యోగులతో చర్చించకుండా ఏపీ జెన్ కో యాజమాన్యం ఏకపక్షంగా హాస్పిటల్ ను ప్రైవేట్ కు అప్పగించేందుకు సిద్ధమవడం హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీటీపీఎస్ హాస్పిటల్ ప్రైవేటీకరణను ప్రభుత్వం ఆపాలని, పూర్తి సౌకర్యాలతో యాజమాన్యమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆందోళన నేపథ్యంలో హాస్పిటల్ వద్ద ఎస్పీఎఫ్ బలగాలు, స్థానిక పోలీసులు మోహరించారు. ప్రైవేటీకరణను ఆపకపోతే ప్లాంట్ ను స్తంభింపజేస్తామని జేఏసీ నాయకులు హెచ్చరించడంతో ఎన్టీటీపీఎస్ ముఖ్య అధికారులు దిగివచ్చి జేఏసీ నేతలతో చర్చలు జరిపారు. జేఏసీ నేతల సమక్షంలో ఏపీ జెన్ కో ఉన్నతాధికారులు చర్చలు జరిపి ఒక నిర్ణయం తీసుకోవాలని భావించారు. అప్పటి వరకు ప్రైవేటీకరణ ఆపివేయాలని కోరుతూ భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రతినిధులను వెనక్కి పంపారు

## ముంపు మళ్లింపు చర్యలు వేగవంతం చేశాం

**ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు**



**కోడూరు, ఆగస్టు 13 (వార్తా ప్రభ) :**కుండపోత వర్షం కురిసిన నేపథ్యంలో నియోజకవర్గంలో ముంపు మళ్ళింపు చర్యలు వేగవంతం చేసినట్లు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం పీసీ చైర్మన్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రైనేజీ శాఖ అధికారులు కోడూరు మండలం జరుగువానిపాలెం నుంచి ఇరాలి వరకూ రత్నకోడు మేజర్ డ్రైనేజీపై వలకట్ల తొలగించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ముంపు సమస్య తలెత్తకుండా ఎక్కడికక్కడ అవరోధాలు తొలగిస్తున్నట్లు తెలిపారు. ఔట్ ఫాల్ స్లూయిజుల వద్ద తగిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. డ్రైనేజీ శాఖ అధికారులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, సాగునీటి సంఘాల అధ్యక్షులతో కలిసి నిరంతర పర్యవేక్షణతో పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో రైతులకు ఎలాంటి పంట నష్టం వాటిల్లకుండా ఇకముందు కురిసే భారీ వర్షాలకు సైతం ముంపు సమస్య రాకుండా వర్షపు నీరు ఎప్పటికప్పుడు డ్రైనేజీల ద్వారా సముద్రంలోకి మళ్లించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో డ్రైనేజీ శాఖ డీఈఈ జే.బాబూ నాయక్, కోడూరు డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, టీసీ అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, పీఏసీఎస్ అధ్యక్షులు కోట సుబ్బారావు, నాయకులు గుడివాక శివరావు, యర్రంశెట్టి దామోదర్, పూతబోయిన సీతారత్న సాయిబాబు, తోట సోమశేఖర్, జరుగు ఆదినారాయణ, ఏఈఈ అబ్దుల్ కరీం, రైతులు, పోలీస్, డ్రైనేజీ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# బందరులో అదిరిపోయిన రైతు కృతజ్ఞతా ర్యాలీ

- రైతు మోములో సంతోషం చూసేందుకు ఎంతైనా కష్టబడతాం
- పట్టిసీమ, పోలవరంతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తాం
- వ్యవసాయాన్ని పండుగ చేసి చూపిస్తామన్న మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగలా చేసి చూపించేందుకు అహర్నిశలు శ్రమించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా ప్రతి రైతుకు ఆర్థిక సాయం అందించిన నేపథ్యంలో %బా.చీ%.గొల్లపాలెం నుండి మార్కెట్ యార్డు వరకు 250పైగా ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ క్షేత్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారికి, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారికి పాలాభిషేకం చేశారు. రైతులకు ప్రభుత్వం చేసిన సాయానికి కృతజ్ఞత తెలిపేందుకు ముందుకొచ్చిన ప్రతి రైతుకూ ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం గతంలో అధికారంలో ఉన్నపుడు.. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కేంద్రం ఇచ్చే రూ.6 వేలకు రూ.9 వేలు కలిపి రూ.15 వేలు అందించాం. కౌలు రైతులకు కేంద్రం నుండి రూపాయి రాకపోయినా.. రాష్ట్ర ప్రభుత్వమే రూ.15 వేలు అందించాం. రూ.12,500 ఇస్తానని చెప్పిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక తూచ్, అదేమీ లేదు అంటూ మాట తప్పి మడమ తిప్పాడు. కేంద్రం నిధులతో కలిపి అంటూ దగా చేశాడు. మరోవైపు రైతు రథాలు, వ్యవసాయ పనిముట్లు అందించే పథకాలన్నింటినీ గాలికొదిలేశాడు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాను సస్యశ్యామలం చేయాలని, కృష్ణా డెల్టా ప్రాంతంలో సాగునీటికి, తాగునీటికి ఇబ్బందులు లేకుండా చేసేందుకు పట్టిసీమ నిర్మాణాన్ని చేపట్టాం. నాడు పట్టిసీమ దండగ, మోటార్లను ఉల్లిపాయలకు కాటా వేయాలని చెప్పిన బందరు సన్నాసి ఇప్పుడు ఈ ప్రాంతంలో సాగు చూసి ఏం సమాధానం చెబుతాడని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. జగన్ రెడ్డికి, వారి ముఠాకు ప్రభుత్వ కార్యాలయాలను తాకట్టు పెట్టడం, మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టడం తప్ప ఏమీ సాధ్యం కాదు. అభివృద్ధి చేయడం అంటే ఏంటో.. కూటమి ప్రభుత్వాన్ని చూసి జగన్ రెడ్డి తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తున్నాం. ప్రజలు నమ్మి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం. రైతులకు కేంద్రం రూ.6 వేలు ఇస్తుంటే.. రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు కలిపి రూ.20 వేలు అందిస్తున్నాం. రైతుల ఖాతాల్లో రూ.3600 కోట్లు జమ చేసినందుకు సంతోషంగా ఉంది. పంట అమ్ముకునే రైతులు డబ్బులు ఎప్పుడొస్తాయా అని ఎదురు చూడకూడదనే లక్ష్యంతో.. 24 గంటల్లోనే నిధులు జమ చేస్తున్నాం. రైతు పంట అమ్ముకుని ఇంటికి వచ్చేలోగా డబ్బులు జమ చేశాం. ఇప్పటి వరకు సుమారు రూ.12 వేల కోట్ల నిధులు రైతులకు అందించామని చెప్పడానికి గర్వపడుతున్నాను వం రో వై వు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేలా అడుగులు వేస్తున్నాం. కాలువల్లో పూడికలు తొలగించి రైతాంగానికి అండగా నిలుస్తున్నాం. రైతులకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా తక్షణమే పరిష్కరిస్తున్నాం. కోకో, పొగాకు, మామిడి రైతులకు అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సదుపాయం కల్పించాం. అదే సమయంలో సంక్షేమ పథకాల అమలులోనూ వెనకడుగు వేయకుండా ముందుకు వెళ్తున్నాం. 65 లక్షల మందికి పెన్షన్ల కోసం రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీనే లబ్ధిదారులకు అందిస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు అందిస్తున్నాం. ఉచిత గ్యాస్ పథకం ద్వారా 2 కోట్ల కనెక్షన్లు అందించాం. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి బిడ్డకీ అందించాం. రైతులకు అన్నదాత సుఖీభవ అందించాం. మరో రెండు రోజుల్లో ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయబోతున్నాం. 74 శాతం బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తుంటే.. వైసీపీ నేతలు విమర్శలు చేయడం సిగ్గుచేటు. ఆటో సోదరులకు ఆర్థిక సాయం అందించబోతున్నాం. ఆటో సోదరులకు అండగా నిలిచేందుకు సీఎన్జీ, ఎలక్ట్రిక్ ఆటోలను సబ్సిడీతో అందించేలా చర్యలు తీసుకుంటాం. గత ఐదేళ్లు గుంతలు లేని రోడ్లంటూ లేవు. కానీ నేడు రోడ్లపై ఎక్కడా గుంత అనేది కనిపించకుండా చేశాం. మనం రోడ్లను పూర్తిగా ప్రక్షాళన చేస్తే.. జగన్ రెడ్డి మాత్రం ప్రతి పథకంపైన, రాళ్లపైన, చివరికి పిల్లల బుక్స్ పై కూడా ఫోటోలు వేసుకున్నాడు. పంచాయతీ కార్యాలయాలకు రంగుల పేరుతో రూ.3వేల కోట్లు వృథా చేశాడు. మూడున్నర దశాబ్దాల తర్వాత పులివెందులలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాం. ప్రజలు స్వేచ్ఛగా ఓట్లు వేసే హక్కు కల్పించాం. ఎన్నికలను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే ఎవరనేది కూడా చూడకుండా ముందస్తుగా అరెస్టు చేశాం. పరామర్శల పేరుతో పంటల్ని తొక్కించడం, మనుషుల్ని తొక్కించడం మాత్రమే జగన్ రెడ్డికి తెలుసు.



కులం, మతం ప్రాంతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. కన్నుకొడితే చీకట్లో వేసేయాలని చెబుతున్న బందరు సన్నాసికి చెబుతున్నా.. నీవు కన్ను కొట్టడం కాదు.. మేం తొడగొడితే నీ పరిస్థితి ఏంటో తెలుసుకోవాలని చురకలంటించారు. ప్రజలకు మంచి చేయడం మాత్రమే మాకు తెలిసిన పని. అంతేకానీ మీలా కక్ష సాధించడాలు, కన్ను కొట్టడాలు మాకు తెలియవని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావాలి, పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలన్నది మాత్రమే మా లక్ష్యం అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అద్యక్షులు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు , తెలుగు రైతు విభాగం అధ్యక్షులు, వ్యవసాయ మిషన్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి , కృష్ణా జిల్లా రైతు అధ్యక్షులు గోపు సత్యన్నారాయణ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోపీచంద్ , మాజీ ఎంపీపీ ప్రస్తుత రూరల్ పార్టీ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు , మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ పిచ్చేశ్వరరావు , జనసేన పార్టీ టౌన్ పార్టీ అధ్యక్షుడు గడ్డం రాజు , బీజేపీ మండలాధ్యక్షులు రామారావు , మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ పరబ్రహ్మం తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన రాష్ట్ర డి.జి.పి. శ్రీ హరీష్ కుమార్ గుప్తా







**విజయవాడ పశ్చిమ ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 15 న ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగబోతున్న స్వాతంత్ర వేడుకల భద్రత ఏర్పాట్లను గురించి బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. శ్రీ హరీష్ కుమార్ గుప్తా, పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఇతర పోలీసు అధికారులతో కలిసి ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం నందు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులకు తగు సూచనలు మరియు సలహాలను అందించారు. అనంతరం పోలీస్ పరేడ్ ను పర్యవేక్షించి అధికారులకు తగు సూచనలును జారీచేయడం జరిగినది.
ఈ సందర్భంగా రాష్ట్ర డి.జి.పి మాట్లాడుతూ... స్వాతంత్ర వేడుకలలో పాల్గొనడానికి వి.వి.ఐ.పి.లు/వి.ఐ.పి.లు మరియు ప్రజలు ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం కు వస్తారు కనుక స్టేడియం నందు కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాటు మరియు స్టేడియం పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులుకు తగు సూచనలు సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డి.జి.పి. హరీష్ కుమార్ గుప్తా తో పాటు, ఏ.డి.జి. మధుసూదన రెడ్డి , పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.జి. శ్రీమతి బి.రాజ కుమారి ఐ.పి.ఎస్., డి.సి.పి.లు శ్రీమతి కె.జి.వి.సరిత , తిరుమలేశ్వర రెడ్డి , ఏ.డి.సి.పి.లు, ఏ.సి.పి.లు మరియు జిల్లా అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కీప్ ఇట్ అప్ కృష్ణజ్యోతి

### .. సిబిఎన్ కితాబు





**అమరావతి ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జర్నలిజం అంటే వృత్తి కాదు పవిత్రమైన సామాజిక బాధ్యతగా తలంచి 22 ఏళ్లుగా నడుస్తున్న కృష్ణ జ్యోతి దినపత్రిక మెరుగైన సమాజం కోసం చేస్తున్న కృషి అమోఘమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఆయన 40 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంపై కృష్ణజ్యోతి దినపత్రిక యాజమాన్యం ఆధ్వర్యంలో రూపొందించిన చరిత్రను తిరగరాసిన పేరు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక సంచికను సచివాలయం ఒకటో బ్లాక్ లో ఆయన క్యాంపు కార్యాలయం నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ప్రత్యేక సంచిక ప్రతి పేజీని పరిశీలించి చిరునవ్వుతో పుస్తకం చాలా బాగా రూపొందించారు కీప్ ఇట్ అప్ అంటూ కృష్ణజ్యోతి ఎడిటర్ ఇన్ చీఫ్ మత్తి శ్రీకాంత్ ను మెచ్చుకున్నారు. 22 ఏళ్ళ కృష్ణజ్యోతి దినపత్రిక ప్రయాణం గురించి శ్రీకాంత్ ను అడిగి తెలుసుకున్నారు. చిన్న దినపత్రికగా మొదలై నేటికీ ప్రజలకు ప్రభుత్వానికి ఒక చక్కని వారధిగా వార్త కథనాలు ప్రచురిస్తూ ముందుకు వెళుతున్న కృష్ణజ్యోతి దినపత్రిక మరింత దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జోగా బాలకృష్ణ పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి జగన్మోహన్ రెడ్డికి లేదు

### - శౌంరి నాగరాజు ఎపిసిసి



**విజయవాడ ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారతదేశంలో ఓటు దొంగతనాలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ బయటపెట్టిన వాస్తవాలను వక్రీకరించేందుకు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలు రాజకీయ దివాళాకోరుతనానికి సంకేతమని రాష్ట్ర ఓబీసీ ఛైర్మన్ శౌంరి నాగరాజు తీవ్రంగా విమర్శించారు. పెడనలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన గురువారం రాహుల్ గాంధీ మాటలు స్క్రిప్ట్ కాదు వాస్తవాలు. రాసిన పేపర్ చదివి మైక్ ముందు నుంచి పారిపోయే నాయకత్వం కాదులి రాహుల్ గాంధీ ఆంధ్రప్రదేశ్‌పై బహిరంగంగా ప్రెస్ మీట్లలో మాట్లాడిన తీరు చెప్పిన ఆధారాలు అందరికీ స్పష్టంగా ఉన్నాయి. అయినా ఒకసారి మీ సలహాదారులు, స్క్రిప్ట్ రాసేవారు రాహుల్ గాంధీ అసలు వ్యాఖ్యలు చదివి తర్వాతే విమర్శలు చేయాలి” అని సూటిగా సూచించారు.అలానే కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యం టాగూర్ గత వారం రోజులుగా పార్లమెంట్ ముందు ధర్నాలు రాస్తారోకోలు చేస్తూ ఓటు చోరీ దేశానికి భారీ నష్టం చేకూరుస్తుందని రాహుల్ గాంధీ పాటు అన్ని రాష్ట్రాల్లో ఉన్న డేటాను తీసుకొని ఎక్కడెక్కడ ఎన్ని ఓట్లు చల్లాచెదురయ్యాయి దొంగతనం అయ్యాయి అని క్లుప్తంగా ఆధారాలతో సహా బయటపడుతున్నారు ఈ సందర్భంలోనే ఆంధ్రప్రదేశ్ లో కూడా ఓటు చోరీ జరిగిందని భారీ నష్టం జరిగిందని ఇప్పటికే వాళ్లు వివరణ ఇవ్వటం కూడా జరిగింది అని తెలియజేసినప్పటికీ ఇదేదీ జగన్ మోహన్ రెడ్డి కనిపించట్లేదు కేవలం ఆయన ఎన్నికల కోసం ఈరోజు బయటికి వచ్చి ఇలాంటి విషపూరితమైన మాటలు వ్యాఖ్యలు చేస్తున్నారని శౌంరి నాగరాజు మండిపడ్డారు జగన్మోహన్ రెడ్డి మానసిక ధోరణి బాధ వచ్చినప్పుడే బయటికి వచ్చి ఎదుటివారిపై బురద చల్లే విధమైనదని ఆయన ఎద్దేవా చేశారు. “మీ పార్టీ ఓట్లు కోల్పోతుందనే భయంతో ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ పార్టీని టిడిపితో కుమ్మక్కయిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ తిరుపతి బయ్-ఎలక్షన్లో మీ పార్టీ ఫిజియోథెరపిస్ట్‌కు ఎంపీ సీటు ఇచ్చి పక్క జిల్లాల నుంచి బస్సులు పెట్టి ఓటు రిగ్గింగ్ చేయించిన రోజులు మరచిపోయారా? ఆ రోజే రాష్ట్ర రాజకీయాల్లో ఈ దోపిడీకి మీరు నాంది పలికారు. ఓటు దొంగతనాలు రౌడీయిజం పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేయడం మీ కాలంలోనే శాసనంగా మారింది అని ఘాటుగా గుర్తుచేశారు.అలాగే గతంలో వైసీపీలో ఉన్న కాంట్రాక్టర్లు ఈరోజు టిడిపీలో ఉన్న కాంట్రాక్టర్లు %-% ఇద్దరూ ఒకే వ్యవస్థలో ఉన్నారని ఇద్దరూ ప్రజా ప్రయోజనాల కంటే స్వప్రయోజనాలకే పనిచేస్తున్నారని నాగరాజు మండిపడ్డారు.చంద్రబాబు జగన్ ఇద్దరూ ఒకే నాణెం రెండు వైపులు. రాష్ట్ర ప్రజలు మాత్రమే నష్టపోతున్నారు” అని ఆయన స్పష్టం చేశారు.రానున్న రోజుల్లో ఓటు దొంగతనాలపై ఉన్న ఆధారాలతో రాహుల్ గాంధీ బయట పెట్టబోయే వాస్తవాలకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో స్టేట్ ఓబిసి డిపార్ట్మెంట్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, ఈ సత్య పోరాటంలో వెనుకడుగు వేయబోమని నాగరాజు గట్టిగా ప్రకటించారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం మేము రాహుల్ గాంధీ గారితో ఉన్నాం. రాష్ట్ర ప్రజలు కూడా నిజాన్ని గుర్తించి మోసగాళ్లకు తగిన బుద్ధి చెప్పాలి” అని ఆయన పిలుపునిచ్చారు.

## కనుల పండుగగా గుమ్మడిదూర్రు సొసైటీ ఛైర్మన్ ప్రమాణ స్వీకారం...

### ముఖ్యఅతిథిగా పోలంపల్లి ఛైర్మన్ పొన్నం బాలాజీ....



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెనుగంచిప్రోలు మండలం లోని గుమ్మడిదూరు వెల్దుర్తిపాడు సొసైటీ ఛైర్మన్ గా పొందూరు నాగేశ్వరరావు ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం కనుల పండగ జరిగింది. ఛైర్మన్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే డైరెక్టర్లుగా ఊటుకూరు శ్రీనివాసరావు బండి అంజమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా పోలం పల్లి డామ్ ఛైర్మన్ పొన్నం బాలాజీ పాల్గొన్నారు,ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మన్ పొందూరు నాగేశ్వరావు మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వ%శీ% అని నిరూపిస్తామని దానికి తగ్గట్టుగా కృషిచేసి రైతులకు సకాలంలో ఎరువులు అందిస్తామని తెలిపారు,ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు రాచవులు ఆంజనేయులు, మండల ఐటీడీపీ కోఆర్డినేటర్ ఆలూరు శ్రీనివాసరావు, యూనిట్ ఇంచార్జ్ వెంకట్, యార్లగడ్డ విశ్వనాథం, పొన్నం కృష్ణారావు, కంచేటి జగన్నాథం, సామినేని రమేష్,కంచెటి రాంబాబు, ఇంటూరు జవహర్ లాల్, సామినేని శ్రీనివాసరావు, సూర వెంకట నరసయ్య, సామినేని నరసింహారావు, సామినేని రాంబాబు, బండి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు..

## కేతనకొండ లో హర్ ఘర్ తిరంగా తిరంగా ర్యాలీ

### మండల బిజెపి ఆధ్వర్యంలో ర్యాలీ




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 13 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం మండల బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు తో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ఆదేశాలతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు బిజెపి నాయకులు. మండల బిజెపి అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి రాము ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాఠశాల విద్యార్థులు, స్థానిక ప్రజలు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటిపై మూడు రంగుల జెండా రెపరెపలాడాలని, ఇది అందరి బాధ్యతగా వహించి ఆచరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మారాసు కృష్ణమోహన్,బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు మొక్కపాటి జయలక్ష్మి,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం

### -మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

### తోలుకోడు సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకారం



**మైలవరం ఆగస్టు 13 :(వార్తా ప్రభ ప్రతినిధి):**రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. మైలవరం మండలం తోలుకోడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకారం బుధవారం జరిగింది.ఛైర్మన్ గా కోటగిరి వెంకటేశ్వరరావు సభ్యులుగా పామర్తి దశరథ, గొట్టి శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు సొసైటీ త్రిసభ్య కమిటీని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాల మేరకు అన్నదాతలకు, సొసైటీ సభ్యులకు విశేష సేవలందించాలని వారికి సూచించారు.రైతులకు సకాలంలో ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకునే విధంగా వారిని ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్.

### వర్షంలోనూ నూతన ఉత్సాహంతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే

**కైకలూరు ఆగస్టు 13 (వార్తా ప్రభ)** కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం అదేశానుసారం ఆగష్టు 15న 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ ఛైర్మన్, కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ జాతీయ జెండాలతో కైకలూరు ట్రావెలర్స్ బంగ్లా నుంచి కైకలూరు మార్కెట్ యార్డు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని మాట్లాడుతూ, ప్రతి దేశ పౌరుడి ఇంటి పైన జాతీయ జెండా త్రివర్ణ పతాకం ఎగురావేయ్యాలని పిలుపునిచ్చారు.మన దేశ గౌరవం మన చేతుల్లోనే ఉంది.అని దానిని ఎవరు అగౌరవ పరచకుండా ఉండాలని అన్నారు.భారతదేశం అన్ని రంగాల్లోను అగ్రగామిగా అభివృద్ధి చెందుతుంది.అని ఉదాహరణకి ఇటీవల జరిగిన పెహల్గామ్ దాడికి ప్రతి దాడిగా ఆపరేషన్ సింధూర్ ని మనం గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఆగష్టు 15న 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు ఇంటి పై త్రివర్ణ పథాకాన్నీ ఎగురవేసి గౌరవ వందనం చెయ్యాలని అన్నారు.ఈ ర్యాలీలో ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాల, కళాశాలల ఉపాధ్యాయులు, ప్రభుత్వం అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అధ్యక్షులను కలిసిన బిజెపి బాలయ్య నాయుడు



**చేజర్ల ఆగస్టు 13 (వార్తాప్రభ)** రాష్ట్ర పర్యటనలో భాగంగా బుధవారం నెల్లూరుకి విచ్చేసిన రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులును చేజర్ల మండల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య నాయుడు మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది రాష్ట్ర అధ్యక్షులు దృష్టికి కార్యకర్తల బలోపేతం పార్టీ సంస్థాగత నిర్మాణం పలు అంశాలపై చర్చించడం జరిగినది మండలంలో భారతీయ జనతా పార్టీపై కార్యకర్తలు పెట్టుకున్న నమ్మకాన్ని వారికి వివరించడం జరిగినది.చేజర్ల మండలంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం గురించి వారికి వివరించడం జరిగినది.చేజర్ల నుండి ఈ పర్యటనకు భారీగా బిజెపి కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లడం జరిగినది.

## ముంపు నివారణకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చర్యలు



**జగ్గయ్యపేట ఆగష్టు 13 (వార్తప్రభ )** పట్టణంలోని ఊర చెరువు, ఎర్రకాలువ మరియు యాపల వాగు ముప్పు ప్రాంతాలను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఇరిగేషన్ మరియు మున్సిపల్ అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పట్టణంలోని కాలనీలు ముంపు బారిన పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా యాపల వాగు మరియు ఎర్రకాలువ వరదనీరు ఊర చెరువులోకి సులభంగా చేరేందుకు ఉన్న అన్ని అడ్డంకులను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వరరావు, కరణం నరసింహారావు, గింజుపల్లి కృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**తిరువూరు,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** ఎన్ టీ ఆర్ జిల్లా తిరువూరు పట్టణం లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు తిరువూరు భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షురాలు తోట భవానీ ఆద్వరం లో హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాం కన్వీనర్ వెం పాటి అబ్రాహామ్ మణిరత్నం కో - కన్వీనర్ క్రిష్టా ఉషారాణీ కార్యక్రమాన్ని నిర్వహించారు తిరువూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల తో కలసి బారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యాశాఖ అధికారి ప్రదానోపాద్యాయులు ఎ శ్యామ్ సుందరరావు ఈ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపద్యక్షురాలు శ్రీమతి పోలే శాంతి , బిజెపి కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి నల్లగట్ల రాంబాబు షేక్ రాజ్ మహమ్మద్ కొంగర రామారావు పి విజయలక్ష్మి ఎస్ కె గౌస్ కత్తికోల రాంబాబు, పాఠశాల ఇన్చార్జి ప్రదానోపాద్యాయురాలు రజనీ తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా విద్యార్థి నీ విద్యార్థుల కు బిస్కెట్ పంపిణీ చేసారు.

# బిజెపి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ




**పెడన,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** భారతీయ జనతా పార్టీ బంటుమిల్లి కృత్తివెన్ను మండలాల అధ్యక్షుల ఆధ్వర్యంలో గురువారం మల్లేశ్వరం గోకుల్ మహల్ వద్ద నుండి బంటుమిల్లి లోని లక్ష్మీపురం సెంటర్ వరకు బంటుమిల్లి డిగ్రీ కాలేజి నుండి లక్ష్మీపురం సెంటర్ వరకు తిరంగా ర్యాలీ కార్యక్రమం జరిగినది. ఈనెల 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా బిజెపి అధ్యక్షులు తాతినేని శ్రీరామ్ ముడా చైర్మన్ మట్టా ప్రసాద్ పి ఎన్ వి రమణ పెడన నియోజకవర్గం బిజెపి కో- కన్వీనర్ మాగంటి గంగరాజు మండల అధ్యక్షులు జల్లూరి కిరణ్ గుప్త, కొక్కిలిగడ్డ యేసు రాజు మురాల వెంకటేశ్వర రావు జనసేన పార్టీ మండల అధ్యక్షులు ర్యాలీ సత్యనారాయణ ఇల్లూరి నాగబాబు బంటుమిల్లి కృత్తివెన్ను మండలాల బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు విరివిగా పాల్గొన్నారు..

# ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన యాదవ సంఘం నాయకులు



**గిద్దలూరు,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ యాదవ సంఘం ఆధ్వర్యం లో గిద్దలూరు యాదవ నాయకులు లో గిద్దలూరు లోని కాశి నాయన కుంట దగ్గర గల సర్వే నెంబర్ 471/2 లో ఉన్న అక్రమ కబ్జా బిల్డింగ్ ను ( సీజ్ చేశారు ) ను శ్రీ భగవాన్ కాటమ రాజు స్వామి వారి విగ్రహాన్ని ప్రతిష్టించి మరియు ఆ బిల్డింగ్ ను యాదవ సోదరుల కోసం కేటాయించ వలసిందిగా గిద్దలూరు మండలం రెవిన్యూ అధికారికీ, మరియు గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ కి రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ యాదవ్ తో కలసి గిద్దలూరు యాదవ సంఘ నాయకులు వినతి పత్రం అందజేశారు.



ఆర్ పి మనోహర్ తండ్రి రాజారావు జ్ఞాపకార్థం బొమ్ములూరు గ్రామం యమ్ పి యు పి ఎస్ విద్యార్థులందరికి ఐడెంటీటీ కార్డులు పంపిణి చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యస్ఎంయస్ కో-అప్షన్ సభ్యులు, గ్రామ పెద్దలు గుత్తా శివరామకృష్ణ (చంటి) పాల్గొని విద్యార్థునీ విద్యార్థులకు కార్డులు పంపిణి గావించారు. ఈ సందర్భంగా గుత్తా చంటి మాట్లాడుతూ విద్యార్థులు దాతల ప్రోత్సాహన్ని అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికెదగాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్యమ్సి చైర్మన్ రమేష్ మరియు పాఠశాల హెచ్ఎం టి వినోద్ బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-గుడివాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :



**పురుషోత్త పట్నం గ్రామ కేడీ సి సి బ్యాంక్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం సందర్భంగా నందమూరి తారక రామారావు కి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పురుషోత్తమ పట్నం గ్రామ తెలుగుదేశం పార్టీ**

-గన్నవరం,ఆగష్టు 13 (వార్తాప్రభ) :

# అత్యవసర సమస్యగా.. గుడివాడ బస్టాండ్ అభివృద్ధికి చర్యలు : ఎమ్మెల్యే రాము

- **భారీ వర్షానికి నీట మునిగిన బస్టాండ్ ను పరిశీలించిన ఎమ్మెల్యే..**
- **వీడియో కాల్ ద్వారా బస్టాండ్ దుస్థితిని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళకు చూపించిన ఎమ్మెల్యే రాము..**





**గుడివాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** అత్యవసర సమస్యగా గుడివాడ బస్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. భారీ వర్షాలకు నీట మునిగిన ఆర్టీసీ బస్టాండ్ ను అధికారులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం ఉదయం పరిశీలించారు. బస్టాండ్ పరిసర ప్రధాన డ్రైనేజీలో సామర్థ్యానికి మించి వర్షపు నీరు ప్రవహిస్తుండటంతో బస్టాండ్ లో నీటిని బయటకు పంపేందుకు ఇబ్బంది తలెత్తుతుందని, మున్సిపల్ అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. డ్రైనేజీలో మరింత నీరు ప్రవహించేలా డ్రైనేజీ ప్రవాహం కలిసే చంద్రయ్య కాలువ వరకు అడ్డంకులను తొలగించేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు ఎమ్మెల్యే రాము పలు సూచనలు చేశారు. అనంతరం నీటితో నిండిన గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ దుస్థితిని వీడియో కాల్ రూపంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుకు.. ఎమ్మెల్యే రాము చూపించారు. ప్రజల అత్యవసర సమస్యగా గుడివాడ బస్టాండ్ సమస్య ను గుర్తించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే.. ఆర్టీసీ చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ మోటార్లు పెట్టి వర్షం నీరు బయటకు తోడుతున్న, భారీ వర్షం కురవడం, డ్రైనేజీలు ఫుల్ గా నీరు ప్రవహిస్తూ ఉండడంతో ఎంత చేసిన బస్టాండ్ ప్రాంగణంలో నీరు నిలిచి ఉందన్నారు. గత ప్రభుత్వం కోట్లు ఖర్చుపెట్టి బస్టాండ్ నిర్మించకుండా డిపో పేరుతో మట్టి దిబ్బలు పోసారని ఆరోపించారు. బస్టాండ్ దుస్థితిని ఎంపి బాలసౌరి, ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణరావులకు తీసుకువెళ్లి ప్రజల కష్టాలను వివరించానన్నారు. పూర్తిస్థాయిలో బస్టాండ్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని.. బస్సుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రజల సమస్యల తాత్కాలిక పరిష్కారానికి ముందుగా ఫ్లాట్ ఫామ్స్ నిర్మించేలా ప్రణాళికలు వేస్తున్నామని, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ కూడా ప్రజల ఇబ్బందులను ప్రత్యక్షంగా చూసి సమస్య పరిష్కారానికి సహకరిస్తున్నారని ఎమ్మెల్యే రాము చెప్పారు. గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ శాయన పుష్పవతి, మున్సిపల్ ఎం.ఈ ప్రసాద్, డిఇ సతీష్, డిపో మేనేజర్ రాజేష్, టూ టౌన్ సీఐ హనీష్, పలువురు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుండి గుడివాడ డిపో పరిధిలో ఉచిత ప్రయాణం పథకం - స్త్రీ శక్తి అమలు..

**-మహిళల ఉచిత ప్రయాణం పథకంకు 57 బస్సులను కేటాయించిన గుడివాడ డిపో..**




**గుడివాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మహిళలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఏపీఎస్ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం స్త్రీ శక్తి అమల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు గుడివాడ డిపో లో తీసుకోవడం జరిగినది. ఏపీలో ఉచిత బస్సు ప్రయాణం కోసం ఐదు రకాల బస్సుల్లో రాష్ట్రం అంతా మహిళలు ఉచితంగా ప్రయాణం చెయ్యచ్చు. పల్లె వెలుగు అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్లో ప్రయాణం చెయ్యొచ్చు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ ఐడీ కార్డులలో ఏదో ఒకటి చూపించి ఉచిత బస్సులో మహిళలు ప్రయాణం చేయవచ్చు. జీరో ఫేర్ టికెట్ మహిళలకు ఇస్తారు. ఈ పథకం అమలు కోసం గుడివాడ డిపో ఏపీఎస్ ఆర్టీసీకి మొత్తం 87 బస్సులు ఉండగా, 57 బస్సులను మహిళల ఉచిత బస్సు పథకం కోసం కేటాయించింది. మహిళలకు, చదువుకునే మహిళా విద్యార్థినులకు బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఎంతో ప్రయోజనం పొందనున్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి..



**గుడివాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఏ.ఎన్.ఆర్ కళాశాల ఇంజనీరింగ్ విద్యార్థిని, విద్యార్థుల శిక్షణా కార్యక్రమ ప్రారంభోత్సవ సందర్భంగా విచ్చేసిన జె.ఎన్.టి.యు కాకినాడ ఐక్యూఏసి డైరెక్టర్ మరియు ప్రొఫెసర్ డాక్టర్ కొల్లు రవీంద్ర ఆకాంక్షించారు. కాలానుగుణంగా విద్యార్థినీ విద్యార్థులు నూతన నైపుణ్యాలు నేర్చుకుంటూ స్వయం వెబ్ సైట్ ద్వారా ఐఐటి/ఎన్ఐటి ప్రొఫెసర్ తరగతులను వింటూ నైపుణ్యాలను పొందాలని తెలిపారు. కార్యదర్శి కె.ఎస్.అప్పారావు మాట్లాడుతూ ఏ.ఎన్.ఆర్ కళాశాల ప్రారంభించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభించడం ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి, నాణ్యమైన ఉన్నత విద్యను ప్రతి ఒక్కరికి అందించడానికి కళాశాల యాజమాన్యం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. రామారావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అయినా ఇంజనీరింగ్ కళాశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు విద్యార్థిని, విద్యార్థులకు నైపుణ్య వృద్ధికి మా శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు ఎల్.ఆర్.కె ప్రసాద్, కోశాధికారి పి. కృష్ణ ప్రసాద్, ఏ.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. పి. జే. ఎస్. కుమార్, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గుడివాడ రైతాంగ ప్రయోజనాలే నాకు ముఖ్యం : ఎమ్మెల్యే రాము

- **యూరియా సరఫరాపై... వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే..**
- **యూరియా కొరతపై ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే..**



**గుడివాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** గుడివాడ రైతాంగ ప్రయోజనాలే నాకు ముఖ్యమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. రైతాంగానికి యూరియా కొరత తలెత్తితే సహించే ప్రసక్తి లేదన్నారు. ప్రజా వేదిక (టిడిపి) కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో రైతాంగ నిష్పత్తికి సరిపడా యూరియా సరఫరా కాకపోవడానికి గల కారణాలపై అధికారులను ఎమ్మెల్యే రాము ప్రశ్నించారు. ప్రతి రైతుకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ జెడితో మాట్లాడిన ఎమ్మెల్యే రాము.. గుడివాడలో యూరియా కొరత రాకుండా సరఫరా చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ రైతాంగ ప్రయోజనాలను కాపాడాలని ఎమ్మెల్యే రాము సూచిం చారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడ రైతాంగంపై చిన్నచూపు చూస్తే సహించే ప్రసక్తి లేదన్నారు. రైతాంగ అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా కావాల్సిందేనని అధికారులకు స్పష్టం చేసినట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. గుడివాడ రైతాంగ అవసరాల కంటే తక్కువగా యూరియా పంపితే సహించేది లేదని, రైతాంగ ప్రయోజనాలే నాకు ముఖ్యమని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఏ.డి.ఏ కవిత, ఏవోలు బి.అనంతలక్ష్మి, సునీల్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలకు కంప్యూటర్లు, టీవీలు, మరియు స్మార్ట్ ఫోన్లు..





**విజయవాడ సెంట్రల్,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ, ఠాగూర్ గ్రంథాలయంలో బుధవారం ఉదయం శివశ్రీ చారిటబుల్ ట్రస్ట్,,శిక్షణ ఫౌండేషన్ బెంగుళూరు వారు కృష్ణాజిల్లాలో ఎంపిక చేసిన శాఖా గ్రంథాలయాలకు స్మార్ట్ మొబైల్ ఫోన్లను, రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ ఏ కృష్ణమోహన్, ప్రాజెక్టు మేనేజర్ వి. స్వాతిదేవ్ లకు అందజేసారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ జిల్లాలో 70 శాఖా గ్రంథాలయాలను ఎంపిక చేశారన్నారు,ఈరోజు స్మార్ట్ మొబైల్ ఫోన్లను అందచెయ్యడం జరిగినది.యువతకు,, మహిళలకు,, నిరుద్యోగులకు,, విద్యార్థులకు,,ఈ డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ ద్వారా ఎంతో ఉపయోగం ఉందని తెలియజేశారు. ప్రాజెక్టు మేనేజర్ వి. స్వాతిదేవ్ మాట్లాడుతూ ఈ డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ చాలా అవసరమని,, ఎంపిక చేసిన గ్రంథాల యాలకు 2.కంప్యూటర్స్,,1 స్మార్ట్ టీవీ,1 స్మార్ట్ ఫోన్,,ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ ఫౌండేషన్ టీం ప్రతినిధులు డి. సత్యనారాయణ, ఐ. రాజారావు, జి. బుచ్చిబాబు, జి. కార్తీక్ మరియు కార్యదర్శి వి. రవికుమార్ ఠాగూర్ గ్రంథాలయాధికారి కె .రమాదేవి, గన్నవరం గ్రంథాలయాధికారి .కె. నాగరాజు, తిరువూరు గ్రంథాలయ అధికారి కే పద్మావతి, నూజివీడు గ్రంథాలయాధికారి బి శ్రీనివాస్ మరియు జిల్లాలోని ఇతర గ్రంథాలయ అధికారులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ...



**కృత్తివెన్ను,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** భారతీయ జనతా పార్టీ బంటుమిల్లి మరియు కృత్తివెన్ను మండలాల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈరోజు మల్లేశ్వరం గోకుల్ మహల్ వద్ద నుండి బంటుమిల్లి లోని లక్ష్మీపురం సెంటర్ వరకు మరియు బంటుమిల్లి డిగ్రీ కాలేజి నుండి లక్ష్మీపురం సెంటర్ వరకు తిరంగా ర్యాలీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా బిజెపి అధ్యక్షులు తాతినేని శ్రీరామ్ మరియు ముడా చైర్మన్ మట్టా ప్రసాద్ , పుప్పాల రామాంజనేయులు , పి ఎన్ వి రమణ , పెడన నియోజకవర్గం బిజెపి కో- కన్వీనర్ మాగంటి గంగరాజు , మండల అధ్యక్షులు జల్లూరి కిరణ్ గుప్త, కొక్కిలిగడ్డ యేసు రాజు, మురాల వెంకటేశ్వర రావు , వల్లభు రంగయ్య, యేకుల మహేష్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ర్యాలీ సత్యనారాయణ , ఇల్లూరి నాగబాబు , బంటుమిల్లి మండల బిజెపి మాజీ అధ్యక్షులు, మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బండ్రెడ్డి ఆంజనేయులు , కృత్తివెన్ను మాజీ అధ్యక్షులు దాసరి శ్రీనివాసరావు మరియు బంటుమిల్లి మరియు కృత్తివెన్ను మండలాల బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, సాయి సిద్ధార్థ జూనియర్ కాలేజ్, విజ్ఞాన భారతి డిగ్రీ కాలేజి ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు మరియు ప్రజలు విరివిగా పాల్గొన్నారు..

# మత్తును చిత్తు చేసే "నశా విముక్త భారత్ అభియాన్" -వన్ టౌన్ సి.ఐ. శ్రీనివాస్..



**గుడివాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** గుడివాడ సబ్ డివిజనల్ పోలీసు అధికారిగా ఉన్న వి. ధీరజ్ వినీల్ ఆదేశాల మేరకు, గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కొండపల్లి శ్రీనివాస్ బుధవారం రోజున గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆదిత్య డిగ్రీ కాలేజీలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నశా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ విద్యార్థులతో మాదక ద్రవ్యాలను వ్యతిరేకించే ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, యువత నశించే మార్గాలను ఎంచుకోవద్దని, వారి జీవితాలను మాదక ద్రవ్యాల వల్ల పాడు చేసుకోకూడదని కఠినంగా హెచ్చరించారు. ఈ సందర్భంలో యువతకు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై వివరించి, ఎలాంటి పరిస్థితుల్లోనూ వాటిని ఆశ్రయించరాదని స్పష్టమైన సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వ్యసనం దేశ భవిష్యత్తును నాశనం చేసే రాక్షసం అని పేర్కొంటూ, యువతను వాటి నుండి దూరంగా ఉండాల్సిన అవసరాన్ని గట్టిగా వివరించారు. కాలేజ్ ప్రాంగణాలలో కూడా మాదక ద్రవ్యాలకు చోటు లేకుండా ఉండేందుకు విద్యార్థులు, అధ్యాపకులు మరియు యాజమాన్యం కలిసి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శక్తి టిమ్ సభ్యులు గూడపాటి శిరీష తదితరులు పాల్గొన్నారు.

# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..



**గుడివాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** బుధవారం రోజున మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ సీతారామస్వామి ఆధ్వర్యంలో సేవా సంస్థ సభ్యులైన రిటైర్డు ఏఎన్ఆర్ కాలేజీ లెక్చరర్ జి. మురళీకృష్ణ-త్రివేణి దంపతుల సౌజన్యంతో వారి కుమార్తె సింధూర (యూఎస్ఏ) జన్మదినం సందర్భంగా స్థానిక సింధూర థియేటర్ వెనుక వైపు గల కర్ల కోటేశ్వరరావు వృద్ధాశ్రమం నందు 30 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆ దంపతులకు కుమార్తెకు ఆయుధారోగ్యైశ్వర్యాలు కలగాలని మరిన్ని పుట్టినరోజులు చేసుకోవాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ శుభాకాంక్షలు చెబుతూ కోరుకుంది. ఆశ్రమ నిర్వహణ కర్త కర్ల సుధాకర్ను ప్రోత్సహించి అన్నదానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ పొట్లూరి వీర శేషగిరిరావు కోశాధికారి బి రాధాకృష్ణ వైస్ ప్రెసిడెంట్ గంటసాల రామకృష్ణ జాయింట్ సెక్రెటరీ మోహనరావు, కార్యవర్గ సభ్యులు లక్ష్మయ్య సామి రామమోహనరావు నాగేశ్వరరావు దంపతులు (చిన్న) దుడ్డు వెంకటేశ్వరరావు బొగ్గవరపు తిరుపతయ్య చింతలూరి సత్యనారాయణ రాధా, మురళి కృష్ణ త్రివేణి దంపతులు మట్టుపల్లి బలరాము సూరిబాబు కేశవరావు ఇతర సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# దేశభక్తి ఉప్పొంగేలా పెదపారుపూడి లో హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**గుడివాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా యాత్రని పెదపారుపూడి మండలం పెదపారుపూడి గ్రామంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు దొండపాటి శివాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) పాల్గొన్నారు. ఉపాధ్యాయులు పుర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమం స్కూల్ నుంచి సెంటర్ వరకు యాత్ర నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సూరే గాంధీ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్క ఇంట్లో ప్రతి ఒక్కరి చేత మన త్రివర్ణ జెండా పట్టించి ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ఈ తిరంగా యాత్రని ప్రతిష్టాత్మకంగా తీసుకొని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. ప్రతి ఒక్క విద్యార్థి భావితరాల భవిష్యత్తు కోసం మనకు ఎంతో కష్టపడి మన పూర్వీకులు సాధించిన స్వాతంత్ర ఉద్యమాన్ని మర్చిపోకూడదని వారి త్యాగ ఫలితం వలనే ఈరోజు మనం సుఖశాంతులతో ఉంటున్నామని వారికి మనందరం ఘనంగా నివాళులర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలాన అశోక్ కుమార్ నందివాడ మండల అధ్యక్షులు రాంప్రసాద్ ఈ కార్యక్రమం జిల్లా సహ కన్వీనర్ రామకృష్ణ పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేశారు.

# జగన్ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉన్నాయి

**-తెదేపా మండల పార్టీ అధ్యక్షులు వీరంకి వీరస్వామిన్**



**నందిగామ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** వైయస్ జగన్మోహన్ రెడ్డి మాటలు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంది అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరస్వామిన్ ఓ ప్రకటనలో విమర్శించారు. బుధవారం వీరస్వామిన్ విడుదల చేసిన ప్రకటనలో పులివెందులలో 30 సంవత్సరాలు తర్వాత స్థానిక సంస్థలలో ఓటు హక్కు వినియోగించుకునేటందుకు ప్రజలు తండలుగా రావడానికి స్వాగతిస్తూ తమ హర్షాన్ని వెలిగించారు. ఈ ఎన్నికలను ఉద్దేశించి జగన్ చేసిన వ్యాఖ్యలను వీరస్వామిన్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య ప్రజాస్వామ్యంలో ఉన్నప్పుడు కనీస బాధ్యతతో గౌరవంగా మాట్లాడాలని వీరాస్వామిన్ మాజీ ముఖ్యమంత్రికి హితువు పలికారు. లేదంటే వచ్చే సార్వత్రిక ఎన్నికలలో నామరూపాలు లేకుండా పోతారని ఆయన హెచ్చరించారు.



ఎంజి నాయుడు హాస్పిటల్ లో మోకాలు ఆపరేషన్ అనంతరం వైద్య చికిత్స పొందుతున్న ఏపీజేఎఫ్ నాయకులు ఆర్ వసంతను పరామర్శిస్తున్న ఏపీజేఎఫ్ రాష్ట్ర కోశాధికారి గాంధీ మరియు రాష్ట్ర సెక్రెటరీ యేమినేని వెంకటరమణ తదితరులు
–విజయవాడ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :

# ఆర్ వి పల్లి పిఎ సి ఎస్ అధ్యక్షురాలిగా పలగాని సీతా మహాలక్ష్మి





**పెడన,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం లోని గూడూరు మండలం రామానూజవర్తర్ల పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం( పిఎసిఎస్ ) త్రిసభ్య కమిటీ చైర్మన్ గా పలగాని సీతా మహాలక్ష్మి బాధ్యతలు చేపట్టారు. కమిటీ సభ్యులుగా జంపాన గౌతు మునేశ్వరరావు మురాల ఈశ్వరరావు కూడా బాధ్యతలు తీసుకున్నారు. శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సూచన మేరకు సహకార శాఖ ఈ త్రిసభ్య కమిటీని నియమించింది. ఈ సందర్భంగా మహాలక్ష్మి మాట్లాడు తూ రైతులకు సేవలు అందించే విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరి స్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టా శ్రీనివాసరావు పలగాని సుబ్రమణ్యం మట్టా నరసింహారావు సీఈఓ పాల్గొన్నారు

# జాతీయ అవార్డు పొందిన డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్



**గూడూరు,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ(ఎన్.డి.సి.ఏ) వారు గూడూరుకు చెందిన ప్రముఖ సామాజిక వేత్త శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ బండి శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) కు జాతీయ అవార్డు–2025 ఇవ్వడం జరిగింది. మయూరి శ్యామ్ యాదవ్ అనేక సామాజిక సేవ కార్యక్రమంలు చేయడంతో వారు గుర్తించి ఎన్.డి.సి.ఏ ఈ అవార్డు ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో అవార్డు దక్కినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ఇచ్చిన ఎన్. డి.సి.ఏ నేషనల్ డైరెక్టర్ డాక్టర్ బింగి నరేంద్ర గౌడ్ కి మయూరి శ్యామ్ యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తను చేయు సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్ముడు ఆశీస్సులు, నా తల్లిదండ్రులు వనమ్మ ,కృష్ణయ్య దీవెనలతో పాటు మయూరి స్వీట్స్ మరియు వనజాకృష్ణ కళ్యాణ మండపము సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

# ప్రపంచ అవయవదాన దినోత్సవం



**పోదూరు,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** మనిషి మరణానంతరం తన అవయవాలను దానం చేయడం ద్వారా కొందరికి ప్రాణదానం చేసినవారమౌతామని హెచ్ యం కొల్లాబత్తుల సూర్య కుమార్ అన్నారు. పోదూరు మండలం చింతలగరువు స్కూల్ లో బుధవారం ప్రపంచ అవయవదాన దినోత్సవం జరిపారు.ఈ సందర్భంగా సూర్య కుమార్ మాట్లాడుతూ మనిషి మరణానంతరం అవయవాలను అవసరమున్న వారికి ఇవ్వడం ద్వారా వారి జీవితాలను కాపాడిన వారమౌతామని అన్నారు. దానం చేయదగు అవయవాల చిత్రపటాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో టీచర్ మట్టా నాగరాజు,యస్ యం సి సభ్యురాలు గెద్దాడ దేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలకు ఆపదలో ఆదుకునే ఆపన్న హస్తం సీ ఎం సహాయనిది



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం రేమల్లే గ్రామంలో నాగులపల్లి వెంకట సత్యనారాయణ అనారోగ్యం తో బాధ పడుతున్న విషయం ప్రభుత్వ విప్ గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకటరావు దృష్టి కి తీసుకు వెళ్లగా సీఎం సహాయనిది మంజూరు చేయడం పట్ల పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లూరు చంద్రకాంత్,ప్రధాన కార్యదర్శి ఈడే నారాయణ,ఉపాధ్యక్షులు తొమ్మండ్రు వంశీ,క్లస్టర్ ఇన్చార్జి కలపాల కుమార్, బ్యాంక్ డైరెక్టర్ తిరువీధి మరియదాసు, నాయకులు కలపాల రాధాకృష్ణ, వడ్లమూడి కృష్ణారావు, కొనకాల దుర్గారావు,గుడివాడ విజయనంద్, కంభంపాటి మోహన్ రావు,లింగవరపు లోకేష్,దొండపాటి కాసులు తదితరులు పాల్గొన్నారు.

# పదవులు అలంకారం కాదు.. అది ఒక బాధ్యత

- కూటమి ప్రభుత్వంలో కష్టపడే వారందరికీ గుర్తింపు
- సహకార సంఘాలు బలోపేతంతో అన్నదాతకు మేలు
- బ్రహ్మపురి సహకార సంఘం కమిటీ ప్రమాణ స్వీకార సభలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం



**కె. గంగవరం,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** కూటమి పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని, పదవి ఒక అలంకారం మాత్రమే కాదని అదొక పెద్ద బాధ్యత అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గారి తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం గారు పేర్కొన్నారు. బుధవారం కె. గంగవరం మండలం బ్రహ్మపురి సహకార పరపతి సంఘంకు ఎన్నికైన నూతన పాలక కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ (త్రీ మెన్ కమిటీ) కార్యక్రమం మార్కెట్ యార్డు చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, కూటమి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైర్ పర్సన్ గా గెద్దం పల్లపరావు (బన్నీ) సభ్యులుగా చోడి ఆదిలక్ష్మి, కూరాటి దుర్గలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పి ఎ సి ఎస్)లు ద్వారా రైతాంగానికి మేలు జరుగుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా గాడి తప్పిందని, కనీసం అన్నదాతలను పలకరించే పరిస్థితి కూడా లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించి పాలన సాగిస్తున్నామన్నారు. రైతాంగానికి ప్రాముఖ్యమైన పి ఎ సి ఎస్ లకు పునర్జీవం తీసుకొచ్చి రైతులకు మేలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది అన్నారు. గుంతలు రహిత రోడ్లు నిర్మాణం, ఎన్నికల హామీలైన పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, డీఎస్సీ, అన్నదాత సుఖీభవ పథకం తూచా తప్పకుండా అమలు చేశామన్నారు. ఆగస్టు 15న ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రవేశం హామీ నెరవేరుస్తామన్నారు. నియోజకవర్గంలోని 31 సొసైటీలో పార్టీ కోసం కష్టించి పని చేసిన వారికి తగిన ప్రాధాన్యత ఇస్తూ పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి అభివృద్ధిని చూసి తట్టుకోలేని వైసిపి నాయకులు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, వాటిని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలకు పునర్జీవం తీసుకొచ్చి పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తున్నామన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్లో వ్యవసాయ రంగానికి తగిన నిధులు కేటాయించి రైతులకు అండగా నిలిచిందన్నారు. దేశానికి వెన్నెముక అయిన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సొసైటీ త్రీ మెన్ కమిటీ కార్యవర్గాన్ని వాసంశెట్టి సత్యం, ఏఎంసి చైర్మన్, చిర్రా రాజ్ కుమార్, చాపిరెడ్డి విశ్వనాథ బాలాజీ, కూటమి పార్టీ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు.

# అన్నదాత సుఖీభవ...

-300 పైగా ట్రాక్టర్లతో రూరల్ నియోజకవర్గ రైతుల ర్యాలీ హర్షణీయం:ఎమ్మెల్యే పంతం నానాజీ





**కాకినాడ రూరల్,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తోంది కూటమి ప్రభుత్వం అని కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ అన్నారు. కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామం నుండి కరప మండలం వేళంగి గ్రామం వరకు రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో 300 పైగా వచ్చిన ట్రాక్టర్లతో రైతులు భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా ప్రధాని నరేంద్ర మోదీ , ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి,ఇచ్చిన హామీ ప్రకారం మొదటి విడతగా అన్నదాత సుఖీభవ నిధులు జమ చేసినందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. రైతు కు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని, ఎన్నిఒడి దుడుకులు ఉన్న ఇచ్చిన ప్రతి హామీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఈ విజయోత్సవ ర్యాలీ లో పాల్గొన్న ప్రతీ ఒక్కరైతుకి ధన్యవాదములు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ , రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు , టీడీపీ రూరల్ కో కో ఆర్డినేటర్ కటకం శెట్టి బాబీ ,టీడీపీ నాయకులు నూరుకుర్తి వెంకటేశ్వర రావు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వర రావు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లా బత్తుల అప్పారావు ,ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరి రాజా , గౌడ కార్పొరేషన్ డైరెక్టర్, ప్రకాష్ గౌడ్ ,టీడీపీ నాయకులు లక్ష్మణ చౌదరి, బీజేపీ నాయకులు రంబాల వెంకటేశ్వర రావు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి కూటమి నాయకులు, శ్రేణులు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రుయా ఆసుపత్రి పల్మనాలజీ విభాగమునకు బ్రోకోస్కోప్ వితరణ



**తిరుపతి,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ పల్మనాలజిస్ట్స్ అసోసియేషన్, శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల, పల్మనరీ మెడిసిన్ విభాగం మరియు తిరుపతి చెస్ట్ ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీ ఎస్ ఏ సి ఓ ఎం 2025 లో భాగంగా, యశోదా ఆసుపత్రుల ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డా. హరి కిశన్, ఒక వీడియో బ్రోన్కోస్కోప్ ను, సుమారు రూపాయలు 5,00,000( ఐదు లక్షలు ) విలువ కలిగిన పరికరమును పేద రోగుల కొరకు రుయా ఆసుపత్రి పల్మనాలజీ విభాగమునకు బుధవారము విరాళంగా అందించారు.ఈ పరికరాన్ని పల్మనరీ మెడిసిన్ విభాగాధిపతి డా. సుబ్బారావు ఎస్ , ఎస్ వి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రవి ప్రభు మరియు రుయా సూపరింటెండెంట్ డా. రాధా జె. ద్వారా అధికారికం అందజేశారు. ఈ సందర్భంగా రుయా సూపరింటెండెంట్ జె రాధా మాట్లాడుతూ ఈ విలువైన విరాళం విభాగం యొక్క డయాగ్నస్టిక్ మరియు ఇంటర్వెన్షనల్ సౌకర్యాలను బలోపేతం చేస్తుంద దీని ద్వారా రోగులకు మంచి సేవలు అందించడమే కాకుండా, శ్వాసకోశ సంరక్షణకు కూడా మరింత వృద్ధి కలగనుంది.ఈ మొబైల్ బ్రోన్కోస్కోపీ ద్వారా మేము ఐ.సీ.యూ, ఆర్.ఐ.సీ.యూ మరియు కదలలేని రోగులలో కూడా చికిత్సా విధానాలను నిర్వహించగలము, అని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. మధుసూదన్ (డెప్యూటీ సూపరింటెండెంట్) మరియు డా. మనోహరన్, డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ భరత్, మరియు పీజీ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు

- డా: వైయస్సార్ విగ్రహాన్ని ఎప్పటి లోగా ప్రతిష్టిస్తారో ప్రజలకు తెలపండి
- మాజీ ఎమ్మెల్యే డా: జగన్ మోహనరావు



**నందిగామ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** మున్సిపల్ కమిషనర్ ను నిర్బంధించి దూషించడం అనేది పూర్తిగా అవాస్తవం.ఆ స్థాయికి నా వ్యక్తిత్వాన్ని దిగజార్చుకోను.నేను ఎప్పటికీ దిగజారును అని మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్రావు స్పష్టం చేశారు.బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్మోహన్ రావు తనపై అక్రమంగా బనాయించిన కేసులకు భయపడేది లేదని తెలిపారు. కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తొలగించడమే కాకుండా ఇదేమని ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపై అక్రమంగా కేసులు బనాయించటం అధికారపక్ష దాష్టికానికి నిదర్శనమని అన్నారు. తొలగించిన వైయస్సార్ విగ్రహాన్ని ఎప్పటిలోగా ప్రతిష్టిస్తారో ప్రజలకు తెలపాలని ఈ సమావేశంలో డాక్టర్ జగన్మోహన్రావు మున్సిపల్ కమిషనర్ లోవరాజును ప్రశ్నించారు.

# కే.డి.సి.సి. చైర్మన్ నెట్టెం రఘు రామ్ ను కలిసిన కర్ల వెంకటనారాయణ..



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 13 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా కోపరేటివ్ కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం ను మర్యాదపూర్వకంగా కలిసి పచ్చటి మొక్కను నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పెనుగంచిప్రోలు పి ఎ సి ఎస్ (సొసైటీ) చైర్మన్ కర్ల వెంకట్ నారాయణ అందజేశారు. ఈ సందర్భంగా నెట్టెం, రఘురాం ఆశీస్సులు "కర్ల" తీసుకున్నారు. పెనుగంచిప్రోలు సొసైటీ కి అన్ని వసతులు ఉన్నాయి కాబట్టి వ్యాపారాన్ని ఇంకా విస్తరించాలని నెట్టెం రఘురాం నూతన చైర్మన్ "కర్ల" కు సూచించారు. ఆయన్ని కలిసిన వారిలో మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, సొసైటీ త్రీ మెన్ కమిటీ సభ్యుడు కనపర్తి శ్రీనివాసరావు, మండల ఎస్.టి సెల్ నాయకులు గుగులోతు రమేష్, వేమూరి చినబాబు,తదితరులు పాల్గొన్నారు.

# జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**నందిగామ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** బుధవారం మండల పరిధిలోని కొండూరు గ్రామంలో జయప్రద ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సదరు శిబిరాన్ని మాజీ ఎమ్మెల్సీ, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తొండపు దశరథ జనార్ధన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా దశరథ జనార్ధన్ మాట్లాడుతూ "ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి.అదే నిజమైన అభివృద్ధి" అనే సంకల్పంతో జయప్రద ఫౌండేషన్లి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరంకి వీరాస్వామిన్, తోట నాగమల్లేశ్వరరావు(బుజ్జి, మన్నే కళావతి,చెరుకూరు హైమారావు,జవ్వాజి భాస్కరరావు, చెరుకూరు మధుసూదనరావు,దేవినేని శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుల ఆరోపణలను ఖండించిన పడమట నాగరాజు



**పెడన,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** రైతులకు సాగునీటి సరఫరాలో ప్రభుత్వం విఫలమైందని వైసీపీ నాయకులు ఆరోపించిన నేపథ్యంలో వారి వ్యాఖ్యలను పెడనమండలం పుల్లపాడుగ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు పడమట నాగరాజు ఖండించారు. గత ఐదు సంవత్సరాలు తో పోల్చుకుంటే ప్రస్తుతం సాగునీటి సమస్య పెద్దగా లేదని అన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను నియోజకవర్గానికి రప్పించి శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ సాగునీటి కొరత లేకుండా చేశారుఅని అన్నారు. వైసిపి నాయకులు పూర్తి అవగాహనతో మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విషయంలో శాసనసభ్యులు చూస్తున్న కృషిని నాగరాజు ప్రశంసించారు.

# ప్రధానమంత్రి జన ఔషధ కేంద్రాన్ని పరిశీలించిన పీ.ఏ.సీ.ఎస్ .చైర్మన్ కర్ల వెంకట నారాయణ



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలోని ప్రధానమంత్రి జన ఔషధ కేంద్రాన్ని బుధవారం ప్రాథమిక వ్యవసాయ సంఘం కోపరేటివ్ కి నూతన చైర్మన్ గా ఎంపికైన కర్ల వెంకట నారాయణ పరిశీలించారు. ఆర్ .సైదులు ను (అకౌంట్స్ హెడ్).పీ.ఏ.సీ.ఎస్ కి అను సంబంధమైన పీ ఎం. పీ జీ.కే ప్రధానమంత్రి జనౌషధీ కేంద్రం సందర్శించి స్టాక్, సేల్స్ మరియు ఎక్సపైరీ ఔషధాల తదితర సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కర్ల వెంకటనారాయణ మాట్లాడుతూ పేదలకు ఇచ్చే జనా ఔషధ కేంద్రాల్లో ఎటువంటి అక్రమాలు జరగకూడదని తెలిపారు. అలా జరిగిన పక్షంలో ఎంతటి వారైనా ఉపేక్షించమని, కూటమి ప్రభుత్వంలో అవినీతికి తావు లేదని, జన ఔషధ కేంద్రాల్లో ఇచ్చే మందులపై గడువు తేదీలోనే మాత్రమే అమ్మాలని, గడువు అయిపోయిన వెంటనే వాటిని సంబంధిత శాఖలకు ఇవ్వాలని ఉద్యోగులకు తెలిపారు.

# నాషాముక్త భారత్ అభియాన్ కార్యక్రమం



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 13 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు ప్రాజెక్టు పెనుగంచిప్రోలు గ్రామంలోని కెవిఆర్ జడ్పీ బాలుర హైస్కూల్ లో బుధవారం నషాముక్త భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో భాగంగా కెవిఆర్ జడ్పీ హైస్కూల్ హెచ్ ఎం జలజ మాట్లాడుతూ విద్యార్థులలో బాల్యం నుంచే మత్తు పదార్థాల నిరోధకతను గురించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్నేరు లో స్నానానికి వెళ్లిన వ్యక్తిని కాపాడిన రెవెన్యూ, పోలీస్ సిబ్బంది



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 13 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలంలోని శనగపాడు గ్రామంలో మునేటిలో దిగి స్నానం చేయాలి అనుకున్న ఎక్కిరాల,రాజు అనుకోకుండా వరద కారణంగా లోపలికి వెళ్లి చిక్కుకోవడం తో మునేటి నుండి ఒడ్డుకు రావడానికి కష్టంగా ఉన్నందువలన సెల్ ఫోన్ ద్వారా పోలీసు వారిని సహాయం అడగగా ఎస్సై అర్జున్ వెంటనే స్పందించి మండల రెవెన్యూఅధికారి తాసిల్దార్ శాంతిలక్ష్మి ని తీసుకొని అతనిని క్షేమంగా ఒడ్డుకు తీసుకొని రావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని చూసిన గ్రామస్తులు అందరూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ పోలీస్ సిబ్బంది కలిసికట్టుగా పనిచేయడం ఎంతో ఆనందకరమని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎస్సై అర్జున్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం నుంచి వరద అధికం గా వస్తుందని భావిస్తున్నాం దయచేసి మున్నేరు ఒడ్డున వున్న గ్రామస్తులు కూడా సహకరించాలని ఎట్టి పరిస్థితుల్లో మునేటిలో దిగి లేనిపోని విధంగా ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హెచ్చరించారు.

# రథం సెంటర్ టు గాంధీ సెంటర్ వరకు తిరంగా ర్యాలీ



**నందిగామ,ఆగష్టు 13 (వార్తాప్రభ) :** రాష్ట్రమంతటా జాతీయవాద భావం వెల్లివిరుస్తోంది.స్థానిక రథం సెంటర్ నుండి గాంధీ సెంటర్ వరకు 200 అడుగుల త్రివర్ణ పతాకం చేతపట్టి తిరంగా యాత్రలో ఉత్సాహంగా వివిధ కళాశాలల పాఠశాలల విద్యార్థులు మరియు పార్టీల నాయకులు,స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని జాతీయ భావం పెంపొందించేలాగా భారత్ మాతాకు జై వందేమాతరం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తొర్లికొండ సీతారామయ్య, ఊటుకూరు సత్యనారాయణ, షేక్ సైదా తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188